జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

MAM (మెంబర్‌షిప్ అడ్వకేట్స్ మీడియా)
సహకారంతో బహుజన
రాజ్యాధికారం సాధిద్దాం
శివ భాగ్య రావు బహుజన IRS-VRS
నేషనల్ కన్వీనర్
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

సంపుటి 15 సంచిక 138 విశాఖపట్నం | శనివారం 21 జనవరి 2023 | 8 పేజీలు | వెల : 5.00

# ఉన్నత విద్యా శాఖలో ఖాళీలు భర్తీ చేయండి: జగన్

అమరావతి, : ఉన్నత విద్యాశాఖలో ఉన్న ఖాళీలన్నీ భర్తీ చేయాలని ఆదేశాలిచ్చామని, జూన్ నాటికి వీటి నియామక ప్రక్రియ ప్రారంభం కావాలని సిఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు. క్యాంప్ కార్యాలయంలో ఉన్నత విద్యాశాఖపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, ఖాళీలను భర్తీ చేయడంలో అడ్డంకిగా ఉన్న కోర్టు కేసులన్నింటినీ తొలగించుకోని జూన్ నాటికి నియామక ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు. ఉన్నత విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు చేపడుతు న్నామని, ఈ నేపథ్యంలో సిబ్బంది నియామాకం కూడా త్వరగతిన భర్తీ చేయాలని ఆదేశించారు. డిగ్రీ చదువుతున్నవారి నైపుణ్యాలను బాగా పెంచాలన్నా రు. వివిధ కోర్సులను పాఠ్యప్రణాళికలో ఇంటిగ్రేట్ చేయాలని, విదేశాల్లో విద్యార్థులకు అందిస్తున్న వివిధ కోర్సులను పరిశీలించి వాటిని కూడా ఇక్కడ విద్యార్థులకు అందుబాటు-లోకి తీసుకురావాలని అన్నారు. జాబ్ ఓరియెం-టె-డ్ కరిక్యులమ్ ఉండా లని, సర్టిఫైడ్ ఆన్‌లైన్ వర్టికల్స్ కరిక్యులమ్‌లో భాగం కావాలని, ఈ తరహా కోర్సుల వలన డిగ్రీ పూర్తయ్యేనాటికి స్వయం ఉపాధి అందుతుందని



చెప్పారు. ప్రఖ్యాత కాలేజీల కరిక్యులమ్ చూసి, వాటిని మన దగ్గర అమలయ్యేలా చూడాలని, స్వయం ఉపాధిని కల్పించే నేషనల్ స్టాక్ ఎక్సేంజ్ వంటి సంస్థలతో ఈ కోర్సులకోసం -టై అప్ చేసుకోవాలని,రిస్క్ ఎనాలసిస్, బ్యాంకింగ్, రిస్క్ మేనేజిమెంట్, రియల్ ఎస్టేట్ వంటి కోర్సులపై దృష్టి పెట్టాలని అన్నారు. వచ్చే జూన్ కల్లా పాఠ్యప్రణాళికలో ఈ కోర్సులు భాగం కావాలన్నారు. కళాశాలల్లో కోర్సులన్నీ ఇవాల్టి అవసరాలకు తగిన విధం గా రూపొందించాలని,కళాశాలలకు అనుమతుల విష యంలో కూడా ఒకే విధానం ఉండాలని, వివిధ కోర్సులకు సంబంధించిన కరిక్యులమ్ అందించే బాధ్యత స్కిల్ యూ నివర్సిటీ- తీసుకోవాలని అన్నారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 స్కిల్ సెంటర్లు ఏర్పాటు- చేస్తున్నామని, ఆయా జిల్లాల్లో అందుబాటు-లో ఉన్న పరిశ్రమలకు అనుగుణంగా కోర్సులు ఏర్పాటు- చేయాలని,హై ఎండ్ స్కిల్స్‌లో భాగంగా.. సాఫ్ట్‌వేర్ స్కిల్స్‌ను కూడా అభివృద్ధి చేయాలని ఆదేశిం చారు. కోడింగ్, క్లౌడ్ సర్వీసెస్‌లాంటి డిమాండ్ ఉన్న కోర్సు లపై దృష్టి పెట్టాలని, విద్యార్థులకు సర్టిఫికేషన్‌ఉంటేనే ఎంప్లాయిమెంట్ పెరుగుతుందని, ఐటీ-, స్కిల్ డెవలప్‌మెంట్ శాఖలు కలిపి కరిక్యులమ్ రూపొందించాలని ఆదేశించారు. సోలార్ పార్కులు, సోలార్ మోటార్లు, ప్యానెల్స్ రిపేరు వంటి వాటిలో నైపుణ్యం కొరత చాలా ఎక్కువగా ఉందని,ప్రతి నియోజకవర్గంలో ఇవి అందుబాటు-లో ఉండాలని,ఈ మేరకు కోర్సులు, కరిక్యులమ్, శిక్షణ ఉండాలని,వచ్చే జూన్ లక్ష్యంగా ఈ తరహా కోర్సులు ఏర్పాటు- చేయాలని సిఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు. ఉన్నత విద్యాశాఖ పరిధిలోని ప్రతి కాలేజీలో కూడా బోధనపరంగా, వసతులు పరంగా నాణ్యత పెరగాలని, ప్రతి విద్యాసంస్థ కూడా నాక్ అక్రిడిటేషన్ సాధించాలని, మూడేళ్లలో కాలేజీల ప్రమాణాలు పెంచుకు నేలా వారికి చేయూత నివ్వా లని అన్నారు. ఒక్కో ఏడాది ఒక్కో లక్ష్యాన్ని అందు కుంటూ మూడేళ్లలో ప్రమాణాలు పెంచుకోవా లన్నారు.మూడేళ్ల తర్వాత కచ్చితంగా ఉన్నత విద్యాశా ఖలోని విద్యాసంస్థలు నాక్ అక్రిడిటేషన్ సాధించా లన్నారు. అలా సాధించలేని పక్షంలో సంబంధిత కాలేజీల గుర్తింపును రద్దు చేయాలని,అప్పుడే విద్యార్థులకు నాణ్య మైన విద్య అందుతుందని పేర్కొన్నారు. ప్రయివేట్ బిఇడీ కాలేజీలు నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని చర్చకు రాగా అటువంటి కాలేజీలపై చర్యలు తీసుకోవాలని ముఖ్య మంత్రి ఆదేశించారు.

## టిఎ, డిఎలకూ సలహాదారు వేస్తారేమో?- హైకోర్టు ఘాటు వ్యాఖ్య



అమరావతి :ప్రభుత్వం సలహాదారులను నియమిస్తున్న తీరును హైకోర్టు తప్పుపట్టింది. ఇది ప్రమాదకరమని హెచ్చరించింది. ఇదే తీరుగా సలహాదారులను నియమించుకుంటూ వెళితే భవిష్యత్‌లో ఉద్యోగులకు ఇచ్చే టిఎ, డిఎల వ్యవహారాల పర్యవేక్షణకు కూడా నియమించేస్తారేమోనని ఘాటు వ్యాఖ్య చేసింది. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం నిమిత్తం సలహాదారును నియమించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించింది. సలహాదారుల నియామక అంశంపై సమగ్ర వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులుతో కూడిన డివిజన్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది. దేవాదాయశాఖ సలహాదారుగా జ్వాలాపురపు శ్రీకాంత్, ఉద్యోగుల సంక్షేమం సలహాదారుగా చంద్రశేఖర్‌రెడ్డి నియామకాలను సవాల్ చేసిన రెండు వేర్వేరు పిల్స్‌ను గురువారం హైకోర్టు విచారణ జరిపింది. సమగ్ర వివరాలను సమర్పిస్తామని ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ ఎస్.శ్రీరామ్ చెప్పారు. సమర్థులైన నిష్ణాతులనే సలహాదారులుగా నియమిస్తున్నట్లు చెప్పారు. సలహాదారుల నియామకానికి ముందే ప్రభుత్వం నియమించబోయే వాళ్ల అభిప్రాయాలను తెలుసుకుంటుందన్నారు. రాజేశ్వరరావు తరపున సీనియర్ అడ్వొకేట్ వేదుల వెంకటరమణ వాదిస్తూ, ప్రభుత్వం సమయం కోరడం సరికాదన్నారు. వాయిదాలు కోరుతూ ఉంటే ఎలాగని ప్రశ్నించారు. ప్రభుత్వం అవసరం మేరకు సలహదారులను నియమిస్తుందన్నారు. పూర్తి వివరాల్ని నివేదించేందుకు గడువు కావాలని కోరారు, చంద్రశేఖర్‌రెడ్డి తరపున సీనియర్ లాయర్ ఆర్ఎన్. హేమేంద్రనాథ్‌రెడ్డి వాదిస్తూ పిటిషనర్‌పై రాజకీయ దురుద్దేశంతో పిల్ దాఖలు చేశారన్నారు.

## ప్రస్తుత పరిస్థితుల్లో జీవో 1 పై జోక్యం చేసుకోలేం : సుప్రీం

న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జీవో నంబర్ 1 విషయంలో ప్రస్తుత పరిస్థితుల్లో జోక్యం చేసుకోలేమని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు.. ఆంధ్రప్రదేశ్‌లో రోడ్లపై సభలు, రోడ్డు షోలు, సమావేశాలను రద్దు చేస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 1 పై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. హైకోర్టు తీర్పుపై ప్రస్తుతం జోక్యం చేసుకోలేమని సుప్రీం వ్యాఖ్యానించింది. ఎపిలో రహదారులపై రోడ్డు షోలు, సభలు, సమావేశాల నియంత్రణ కోసం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 1 పై విచారణ ముగిస్తున్నట్లు సుప్రీం కోర్టు తెలిపింది. వాద, ప్రతివాదులిరువురూ డివిజన్ బెంచ్ ముందు అన్ని అంశాలు ప్రస్తావించుకోవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈనెల 23న జీవో నంబర్ 1పై విచారణ చేపట్టాలని హైకోర్టుకు సూచించింది.



**రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు: రామకృష్ణ**

జీవో నంబర్ 1 పై సుప్రీంకోర్టు ఆదేశాలు ఏపీ ప్రభుత్వానికి చెంపపెట్టు అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. హైకోర్టులోనే కేసు విచారణ జరగాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను స్వాగతిస్తున్నట్లు చెప్పారు. రాజకీయపక్షాలు, ప్రజాసంఘాలను ఇబ్బంది పెట్టేందుకే జీవో నంబర్ 1ను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకుని ఆ జీవోను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రభుత్వం 2018 నుంచి డీఏ, బకాయిలను చెల్లించలేదు: బండి శ్రీనివాసరావు



విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వం 2018 నుంచి డీఏ, ఇతర బకాయిలను చెల్లించలేదని ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు అన్నారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ"ఏపీ ఎన్జీవో సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి దగ్గర కాలేదు. ఉద్యోగుల ప్రయోజనాల కోసమే పోరాడుతోంది. ఉద్యోగుల సమస్యలను గవర్నర్ దగ్గర చెప్పుకోవాలి తప్ప.. ఇతర సంఘాల గురించి ఎందుకు మాట్లాడాల్సి వచ్చిందో చెప్పాలని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీజీఈఏ) అధ్యక్షుడు సూర్యనారాయణను ఉద్దేశించి ఆయన ప్రశ్నించారు. ఏపీ ఎన్జీవో సంఘం చాలా ఏళ్ల క్రితం ఏర్పడింది. ఏపీజీఈఏకు అనుమతి ఎలా వచ్చిందో అందరికీ తెలుసు. ఏపీ ఎన్జీవో సంఘం సాధించిన కారుణ్య నియామకాల ఉత్తర్వుల ద్వారానే సూర్యనారాయణకు ఉద్యోగం వచ్చింది. సూర్యనారాయణ అధ్యక్షత వహిస్తున్న సంఘం గుర్తింపు రద్దు చేయాలని సీఎస్‌ను కోరతాం. ఒకటో తేదీన జీతాలు ఇవ్వాలని చట్టాలు, నిబంధనలు ఉన్నాయి. కానీ ప్రభుత్వం పాటించడం లేదు. ఏపీ ఎన్జీవో కార్యవర్గంతో పాటు జేఏసీ సమావేశాల్లో చర్చించి తమ తదుపరి కార్యాచరణ ప్రకటిస్తాము '' అని బండి శ్రీనివాసరావు తెలిపారు.

## 12,000 మంది ఉద్యోగులకు గూగుల్ గుడ్‌బై : సుందర్ పిచాయ్ ప్రకటన




న్యూయార్క్ : ప్రపంచవ్యాప్తంగా 12,000 మంది ఉద్యోగులను తొలగించనున్నట్టు గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ప్రకటించారు. కొలువులు కోల్పోయిన అమెరికన్ ఉద్యోగులకు ఇప్పటికే ఈమెయిల్స్ పంపగా ఇతర ప్రాంతాల్లో వేటుకు గురైన వారికి త్వరలోనే లేఆఫ్స్ సమాచారం అందిస్తారు. కంపెనీ అత్యధిక ప్రాధాన్యాలకు అనుగుణంగా ప్రస్తుత ఉద్యోగులు ఉన్నారా అని తేల్చేందుకు పలు ఉత్పత్తి విభాగాల్లో కఠిన సమీక్ష జరిపామని ఉద్యోగులకు రాసిన లేఖలో సుందర్ పిచాయ్ పేర్కొన్నారు. మాస్ లేఆఫ్స్‌లో భాగంగా కంపెనీలో ఆరు శాతం ఉద్యోగులను విధుల నుంచి తప్పించారు.కొలువులు కోల్పోయిన ఉద్యోగులకు తగిన పరిహార ప్యాకేజ్ చెల్లిస్తామని చెప్పారు. 16 వారాల వేతనంతో పాటు గూగుల్‌లో పనిచేసిన ప్రతి ఏడాదికి రెండు వారాల శాలరీతో పాటు పలు ప్రయోజనాలను ప్యాకేజ్‌లో వర్తింపచేస్తారు. అమెరికా వెలుపల పనిచేసే గూగుల్ ఉద్యోగులు సైతం వారి కాంట్రాక్టులకు అనుగుణంగా బోనస్‌లు, హెల్త్‌కేర్ బెనిఫిట్స్ పొందుతారని కంపెనీ పేర్కొంది.కాగా ఏయే విభాగాల్లో అత్యధికంగా ఉద్యోగులను తొలగించారనే వివరాలు ఇంకా వెల్లడికాలేదు. కంపెనీ సోమవారం ఉద్యోగులతో టౌన్‌హాల్ మీటింగ్ ఏర్పాటు చేసిందని పిచాయ్ తెలిపారు. 25 ఏండ్ల ప్రస్థానం కలిగిన గూగుల్ ప్రస్తుతం సంక్లిష్ట ఆర్థిక వలయాల మీదుగా సాగనుందని, ఈ క్రమంలో తమ ఫోకస్, వ్యయాల పునఃసమీక్ష వంటి చర్యలు చేపట్టాల్సిన సమయమిదని చెప్పారు. ఇక ఆర్థిక మాంద్యం భయాలు వెంటాడుతుండటంతో ఇప్పటికే ట్విట్టర్, మెటా, అమెజాన్ వంటి టెక్ దిగ్గజాలు పెద్దసంఖ్యలో ఉద్యోగులను తొలగించాయి.

## కొత్త లోక్‌సభలోనే నిర్మలమ్మ బడ్జెట్ సమర్పిస్తారా..?!



బడ్జెట్ పార్లమెంట్ సమావేశాలు ఈ నెల 31 నుంచి ప్రారంభం కానున్నాయి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభిస్తారని తెలుస్తున్నది. తదనుగుణంగా వచ్చేనెల ఒకటో తేదీన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కొత్త పార్లమెంట్ భవనం లోక్‌సభలోనే బడ్జెట్ సమర్పిస్తారని సమాచారం. అయితే బడ్జెట్ పార్లమెంట్ సమావేశాలు ఎక్కడ జరుగుతాయన్న సంగతి మాత్రం ప్రభుత్వం ఇప్పటివరకు ప్రకటన చేయలేదు. ఈ మేరకు నూతన పార్లమెంట్ భవన చిత్రాలను కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ (ఎంవోహెచ్‌యూఏ) వెబ్‌సైట్‌లో షేర్ చేసింది. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం గత నవంబర్ నాటికి నిర్మాణం, డెకరేషన్ పనులు పూర్తి చేయాల్సి ఉన్నా.. ఈ నెలాఖరుకల్లా పనులన్నీ కంప్లీట్ అవుతాయని అధికారులు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో పూర్తిగా బడ్జెట్ సమావేశాలు కొత్త పార్లమెంట్‌లో జరుగుతాయా? మలి విడుత బడ్జెట్ సమావేశాలు జరుగుతాయా? అన్న విషయమై స్పష్టత లేదు. సమావేశాలను నిర్వహించడానికి నూతన పార్లమెంట్‌లో ఏర్పాట్లు చేసేందుకు సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (సీపీడబ్ల్యూడీ) టెండర్లు జారీ చేసింది. మెకనైజ్డ్ హౌసింగ్ కీపింగ్‌తోపాటు ఏర్పాట్ల కోసం రూ. 24.65 కోట్లతో టెండర్లు పిలిచారు. 2020లో టాటా సన్స్ గ్రూప్‌కు కొత్త పార్లమెంట్ భవన నిర్మాణ కాంట్రాక్ట్ అప్పగించింది కేంద్రం. నూతన పార్లమెంట్ భవన నిర్మాణ కాంట్రాక్ట్‌ను అప్పట్లో రూ. 861.9 కోట్లకు టాటా సన్స్‌కు కేటాయించినా.. ఖర్చు దాదాపు రూ. 1,200 కోట్లకు చేరుతుందని నివేదికలు వస్తున్నాయి. భవన నిర్మాణంపై పెరిగిన జీఎస్టీకి అనుగుణంగా ఖర్చు పెరుగుతుందని అంటున్నారు.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

## ముగిసిన క్రికెట్ పోటీలు విజేతలకు బహుమతి ప్రధానోత్సవము



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జనవరి 20 (ప్రజాపాలన ప్రతినిధి)రొంపిచర్ల మండలంలో వి.రెడ్డిపాలెం గ్రామంలో గల ఎపి మోడల్ స్కూల్ అండ్ కాలేజీ క్రీడా ప్రాంగణంలో గత కొద్ది రోజులుగా మర్రిచెటట్టుపాలెం ప్రీమియం లీగ్ పేరుతో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విజేతలకు బహుమతి ప్రధానోత్సవ సభలో పాల్గొన్న ప్రిన్సిపాల్ బి.రవినాయక్ మాట్లాడుతూ... క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ఆడాలని అన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని అన్నారు. క్రీడల వలన మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. అనంతరం ఈ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ పోటీలలో మొదటి బహుమతి క్రింద గెలుపొందిన రొంపిచర్ల టీమ్ కు రు. 25,000 రూపాయలు, ద్వితీయ బహుమతి క్రింద రెడ్డిపాలెం టీమ్ కు రు. 15,000 రూపాయలు, తృతీయ బహుమతి కింద మునమాక టీమ్ కు రు. 10,000 రూపాయలు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.అదే విధంగా మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్ గా ఎంపికైన గోపీచంద్ కు రు. 3,116 రూపాయలు, బెస్ట్ బ్యాట్ మెన్ గా ఎంపికైన గంటా రవి కి రు. 2,116 రూపాయలు, బెస్ట్ బౌలర్ గా ఎంపికైన రామిరెడ్డికి రు. 2,116 రూపాయల నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## రీ సర్వే, క్లాప్ పై రివ్యూ మీటింగ్



నూజివీడు ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు పట్టణంలో నిర్వహించవలసిన రీ సర్వే, క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ (క్లాప్) పై మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రషీద్ అహ్మద్, ఇతర అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రీ సర్వే త్వరితగతిన ముగించాలని అధికారులను ఆదేశించారు. నూజివీడు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచి క్లీన్ నూజివీడు టౌన్ గా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక బద్ధంగా ముందడుగులు వేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే పట్టణంలోని డ్రైనేజీలను, చెత్తాచెదారం పరిశుభ్రం చేయడం జరుగుతుందన్నారు. ఎప్పటికప్పుడు మురుగు కాలువలు దుర్వాసన వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ చల్లించడంతో అంటువ్యాధులు సంభవించకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టనున్నట్లు తెలియజేశారు. మున్సిపల్ సచివాలయ సిబ్బంది అవిశ్రాంతంగా కృషి చేయాలని ఆదేశించారు. సిడిఎంఏ పిడి ప్రవీణ్ కుమార్ తో ఈ మేరకు టెలికాన్ఫరెన్స్లో వివరించారు.

## బాధితులకు రూ.4 లక్షల పరిహార పథకం




రాజమహేంద్రవరం, ప్రజాపాలన ప్రతినిధి: లైంగిక దాడి లేదా ఇతర నేరాలకు గురైన మహిళా బాధితులకి పరిహార పథకం, 2018 ద్వారా అక్షరాల నాలుగు లక్షల రూపాయల పరిహారాన్ని సీఆర్పీసీ సెక్షన్ 357-ఎ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్ర ప్రభుత్వం నేరం వలన నష్టపోయిన గాయపడిన వారికి లేదా మరణించిన వ్యక్తిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకి నష్ట పరిహారం అందించేలా పథకాలను ప్రవేశపెట్టారని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సివిల్ జడ్జి కె.ప్రత్యూష కుమారి తెలిపారు. కోర్టు ఇచ్చిన తీర్పు, న్యాయ సేవాధికార సంస్థలకు చేసిన సిఫార్సులను పరిగణించి న్యాయ సేవాధికార సంస్థలు ఆయా కేసులను పరిశీలించి అర్హత కలిగిన బాధితులకు ఏ.పీ. విక్టిమ్ కంపెన్సేషన్ స్కీమ్, 2015 - నేరాలలో మరణించిన వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులు/గాయాల పాలైన బాధితులు పరిహారం పొందవచ్చన్నారు.నల్సా వారి బాధితుల పథకం, 2018 ద్వారా లైంగిక దాడి లేదా ఇతర నేరాలకు గురైన మహిళా బాధితులకి పరిహారం అందించబడుతుందన్నారు.. కోర్టు బయట రాజీ పడి కేసును సపోర్టు చేయని బాధితులకు ఈ పథకాలు వర్తించవని ఆమె తెలిపారు.

## ప్రముఖ రేస్ కంపెనీ కి 10 మంది సెయింట్ ఆన్స్ విద్యార్థుల ఎంపిక



చీరాల, జనవరి 20, ప్రజాపాలన : ప్రముఖ రేస్ కంపెనీ కి, చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి (అటాన మస్) విద్యార్థులు పది మంది ఎంపికైనట్లు, కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణ రావు సంయు క్తముగా తెలియజేశారు.రేస్ (రీసెర్చ్ అసోసియేట్స్ అండ్ కన్సల్టెం ట్స్ ఆఫ్ ఇంజినీరింగ్) రేస్ కంపెని (రీసెర్చ్ అసోసియేట్స్ అండ్ కన్సె ల్టెంట్స్ ఆఫ్ ఇంజినీరింగ్) హైదరాబాద్లో స్థాపించబడిన ప్రముఖ కంపెనీ అని తెలియజేశారు. 2023 సంవత్సరంలో యం.బి.ఎ., యం.సి. ఎ.పూర్తి కాబోయే విద్యార్థులకు, క్యాంపెయిన్ మేనేజరు ఉద్యోగాలకు, నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో భాగంగా, మొదటగా గ్రూప్ డిస్కషన్లో 96 మంది పాల్గొనగా, అందులో హెచ్. ఆర్ ఇంటర్వ్యూకు, 36 మంది అర్హత సాధించగా, అం దులో 10 మంది (యం.బి.ఎ - 7గురు, యం.సి.ఎ - 3గురు) విద్యార్థులు ఎంపికైనట్లు కళా శాల ప్రధానోధ్యాపకులు డా. మొయిద వేణుగోపాలరావు తెలియజేశారు. ఈ ప్రాంగణఎంపికలలో ఎంపికైన ఒక్కొక్క విద్యార్థికి, రు.3 లక్షల వార్షిక వేతనముతో పాటు,ఇతర అలవెన్సులు లభిస్తాయని, కళాశాల ప్రాంగణ ఎంపికల అధికారి నూతలపాటి పూర్ణ చంద్రరావు తెలిపారు.రేస్ కంపె నీ(రీసెర్చ్ అసోసియేట్స్ అండ్ కన్సల్టెంట్స్ ఆఫ్ ఇంజినీరింగ్) వారు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో ఎంపికైన విద్యా ర్థులకు, యం.బి.ఎ విభాగాధిపతి డా. ఆర్. ఇమ్మానుయేల్, యం.సి.ఎ.విభాగాధిపతి డా.సి.హరికిషన్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు అభినందనలు తెలియ జేశారు.


## ఎమ్మెల్యే, వైసీపీ ఇన్చార్జిల స్పందన హర్షనీయం



చీరాల, జనవరి 20, ప్రజాపాలన : విద్యుత్ సరఫరా లో ఇబ్బంది ఉందని తెలియజేయ గానే, ఎమ్మెల్యే కరణం బల రామకృష్ణమూర్తి వైసీపీ ఇన్చార్జి కరణం వెంకటేష్ లు వెంటనే స్పందించి, అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేయడం, మా ప్రాంత ప్రజలు ఎన్నటికీ మరువ లేరని, ప్రముఖ వైసిపి నేత మల్లెల లలిత రాజశేఖర్ అన్నారు. చీరాల మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో, ఎమ్మెల్యే బలరామ్ ఆదేశాను సారం, వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ సూచనలను అనుసరించి, కంకణాల అచ్చయ్య కుమార్తె ఇంటి సమీపంలో, 33 కెవి లైన్ 3 విద్యుత్ స్తంభాలను అధికారులు తక్షణమే మార్చడం జరిగింది. క్రేన్ సహాయంతో విద్యుత్ స్తంభాల మార్పిడి పనులను, స్థానిక నేత మల్లెల లలిత రాజశేఖర్ స్వయంగా పర్యవేక్షించారు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి అవాంతరం లేకుండా ఉండేందుకు, ప్రజలందరికీ అనుకూలంగా ఉండేలా,విద్యుత్ స్తంభాలను మార్చటం పట్ల,రెండో వార్డు ప్రజలు గాంధీ నగర్ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే బలరామ్, వైసిపి ఇన్చార్జి వెంకటేష్ లకు రుణపడి ఉంటామని, తెలియజేయడం ఆనందంగా ఉందని, మల్లెల లలిత రాజశేఖర్ హర్షం వ్యక్తం చేశారు.

## వాలంటీర్ల వ్యవస్థపై ఎందుకంత ఏడుపు, కడుపుమంట?

**గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలోపచ్చ మీడియాపై నిప్పులు చెరిగిన మల్లాది విష్ణు**



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అవినీతి, అక్రమాలను నిరోధించాలన్నదే సచివాలయ వ్యవస్థ ప్రధాన ధ్యేయమని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు పేర్కొన్నారు. శుక్రవారం 32 వ డివిజన్ 229 వ వార్డు సచివాలయ పరిధిలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ డివిజన్ ఇంఛార్జి గుండె సుందర్ పాల్, అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఆదినారాయణ వీధి, గన్నాబత్తుల బాబూరావు వీధి, బసవతారకనగర్ రోడ్డు, డొంక రోడ్డులలో విస్తృతంగా పర్యటించి 286 ఇళ్లను సందర్శించారు. గతంలో పాలన అంతా ఒకేచోట కేంద్రీకృతమై ఉండేదని.. కానీ పాలన వికేంద్రీకరణలో భాగంగా ఏర్పాటైన సచివాలయాల ద్వారా సేవలన్నీ ప్రజల గుమ్మం వద్దకే వస్తున్నాయని మల్లాది విష్ణు పేర్కొన్నారు. ప్రతీ 50 కుటుంబాలకు ఒక వాలంటీర్, 2వేల జనాభాకు సచివాలయం ఏర్పాటుతో పాలన మరింత సుగుమం అయిందని తెలిపారు. ఏ సంక్షేమ పథకమైనా, సమస్య ఎటువంటిదైనా వాలంటీర్లను అడిగితే పరిష్కారం లభిస్తుందనే నమ్మకం ఈ మూడున్నరేళ్లలో ప్రజలలో బలంగా ఏర్పడిందన్నారు. వాలంటీర్ల వ్యవస్థ ద్వారా సీఎం జగన్ ప్రభుత్వం అందిస్తోన్న విప్లవాత్మకమైన సేవలను దేశం మొత్తం అభినందిస్తోందని మల్లాది విష్ణు పేర్కొన్నారు.సచివాలయ వ్యవస్థ ద్వారా పారదర్శకంగా అందుతున్న సేవలపై ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తుంటే తెలుగుదేశం, పచ్చ మీడియాకు ఎందుకంత ఏడుపు అని మల్లాది విష్ణు ప్రశ్నించారు. వాలంటీర్లు ఉద్యోగులు కాదని నిస్వార్థ సేవకులని పేర్కొన్నారు. గ్రామ స్వరాజ్యమే ధ్యేయంగా ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ అనతికాలంలోనే దేశానికే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ సైతం వ్యవస్థను ప్రశంసించారని గుర్తుచేశారు. యూపీఎస్సీ ట్రైనింగ్ సెంటర్లో ఒక పాఠ్యాంశంగా ఈ వ్యవస్థను చేర్చారని తెలియజేశారు. కోవిడ్ సమయంలో బయటకు రావాలంటేనే బయపడుతున్న సమయంలో ప్రాణాలకు తెగించి వాలంటీర్లు ప్రజలకు సేవలందించారని మల్లాది విష్ణు పేర్కొన్నారు. కరోనా టెస్టులు పెంచడం, వ్యాక్సినేషన్, డోర్ టూ డోర్ ఫీవర్ సర్వే, సత్వర చికిత్సకు చర్యలతో మన రాష్ట్రంలో మరణాల సంఖ్యను తగ్గించడంలో వాలంటీర్లు పాత్ర అమోఘమన్నారు. అటువంటి వ్యవస్థపై పచ్చ మీడియా విషపు రాతలు రాస్తూ వారి సేవలను కించపరుస్తోందని మండిపడ్డారు. 2019 తర్వాత జరిగిన పంచాయతీ, పరిషత్, పురపాలక ఎన్నికలలో ఎక్కడా వాలంటీర్ల జోక్యం లేదని.. కానీ పచ్చ మీడియా లేనిపోని నిందలు వేస్తోందని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో డీఈలు గురునాథం, రామకృష్ణ, సిడిఓ జగదీశ్వరి, నాయకులు వెంకటేశ్వరరెడ్డి, లింగాల శ్రీనివాస్ రావు, శ్యామ్, సురేష్, గణేష్, లక్ష్మణ, త్రివేణిరెడ్డి, పుష్పలత, శ్రీను, శివన్న, జె.వి.రెడ్డి, బెజ్జం రవి, భోగాది మురళి, నాని, సువర్ణరాజు, కొర్నేల్, ఇతర నాయకులు, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పలపాడులో అంగరంగ వైభవంగా కనకదుర్గమ్మ అమ్మవారి తీర్థం మహోత్సవాలు



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి.: కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో నిలిచిన వంటి శ్రీ కనకదుర్గ అమ్మవారి తీర్థం మహోత్సవం కార్యక్రమం గ్రామ సర్పంచ్, ఆలయం ధర్మకర్తలు సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో అమ్మవారి గుడి దగ్గర నైవేద్యాలు సమర్పించి ట్రాక్టర్ మీద ఊరేగింపుగా వేషాలు వేసుకుంటూ సంబరాలు చేసుకుంటూ గ్రామం అంతా తిరగడం జరిగింది. ఈ యొక్క తీర్థం మహోత్సవంకార్యక్రమంలో గండేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ వై. గణేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎటువంటి సంఘర్షణలు గొడవలు జరగకుండా భారీ బందోబస్తుతోసక్రమంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయకమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో కోనేరు సెంటర్ నుండి లక్ష్మి టాకీస్ వరుకు ర్యాలీ...



మచిలీపట్నం టౌన్. జనవరి 20 ప్రజాపాలన : 34వ రహదారి భద్రత వారోత్సవాలలో భాగంగా మూడో రోజు అనగా శుక్రవారం కృష్ణా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో కోనేరు సెంటర్ నుండి లక్ష్మి టాకీస్ వరుకు ర్యాలీని నిర్వహించినారు. ఈ కార్యక్రమమును అపరాజిత సింగ్ సిన్సిన్వార్, ఐ.ఏ. యస్, సంయుక్త కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమనకు సి చ్ రాజు ,అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి, సి. హెచ్. రామాంజనేయులు, అడిషనల్ సూపర్ ఇంటెర్డెంట్ అఫ్ పోలీస్, యమ్ డి. మాసూమ్ బాషా, డి.యస్. పి., శ్రీ పి రాజీవ్ కుమార్, డి.యస్. పి.(దిశా), ఆర్.టి.సి. ఆర్.యమ్, డి.యమ్, ట్రాఫిక్ పోలీస్ వారు, రవాణా శాఖ ఎగ్జిక్యూటివ్ స్టాఫ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమమునకు వాసవి ఇంజనీరింగ్ కాలేజీ స్టూడెంట్స్ అండ్ స్టాఫ్, యస్ .వి .హెచ్ . ఇంజనీరింగ్ కాలేజీ స్టూడెంట్స్ అండ్ స్టాఫ్, ఐ.టి.ఐ. 1 కాలేజీ స్టూడెంట్స్, కృష్ణా యూనివర్సిటీ స్టూడెంట్స్, శ్రీ బాల సాయి డిగ్రీ కాలేజీ, ఆర్ .కె జూనియర్ కాలేజీ, స్టార్ జూనియర్ కాలేజీ, బెల్ కంపెనీ స్టాఫ్, హెూండా మోటార్ సైకిల్ షోరూమ్ స్టాఫ్,టి వి యస్ షోరూమ్ స్టాఫ్, హ్యుండై కార్ షోరూమ్ స్టాఫ్, ఫైర్ డిపార్ట్మెంట్ స్టాఫ్, లారీ ఓనర్స్ అసోసియేషన్ మరియు టాక్సీ అసోసియేషన్ డ్రైవర్స్ సుమారు 1500 మందిపాల్గున్నారు.

## రానున్న ఎన్నికల్లో మరల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి: ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను






జగ్గయ్యపేట జనవరి 20 ప్రజా పాలన ప్రతినిధి:పట్ట ణంలోని చిల్లకల్లు రోడ్డు శుభమస్తు కళ్యాణ మండ పం నందు నియోజకవర్గ వైయస్సార్ సిపి ముఖ్య నే తలతో మరియు నూతనంగా నియమించిన సచివా లయ కన్వీనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ సా మినేని ఉదయభాను,వారి తనయులు నియోజకవర్గ వైసిపి యువజన నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు,నియోజకవర్గ పరిశీలకులు నూతలపా టి హనుమయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉద యభాను మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అ భ్యున్నతికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మో హన్ రెడ్డి గారు నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు, రానున్న ఎన్నికల్లో ప్రతిపక్షాలు కుట్రలు చేసేందుకు ఇ ప్పటికే సిద్ధమయ్యారని వాటిని తిప్పికొట్టేందుకు ప్రతి ఒక్కరు సైనికుల పనిచేయాలని అన్నారు.మన ప్రభు త్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాల గురించి గ్రా మస్థాయిలో ప్రజలకు నాయకులు,ప్రజాప్రతినిధులు వివరించాలని కోరారుఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు,రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు,మార్కెట్ యార్డ్ చైర్మన్ ముత్తినేని విజయ శేఖర్,మున్సిపల్ వై స్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్,పట్టణ మున్సిపల్ కౌన్సి లర్లు,పట్టణ,మండల పార్టీ అధ్యక్షు లు,ఎంపీ పీలు,జ డ్పిటిసిలు,ఎంపీటీసీలు సర్పంచులు,సొసైటీ అధ్యక్షు లు,పార్టీ సీనియర్ నాయకులు,ముఖ్య నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు శిక్షణ అభినందనీయం.- వై.ఎ.ప్రభుత్వమహిళాడిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.వి.రమణమ్మ

**మహిళలకు చేయూతనందించేందుకే ఉచిత కుట్టుశిక్షణ**



చీరాల, జనవరి 20, ప్రజాపాలన : మహిళలకు ఆర్థికంగా చేయూతనందించేందుకై, ఉచిత కుట్టు మిషన్ శిక్షణ అందించటానికి, నెహ్రూ యువ కేంద్రం వారు చేస్తున్న కృషి అభినందనీయమని, వై.ఏ. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.వి. రమణమ్మ అన్నారు.నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని,నెహ్రూ యువ కేంద్ర డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ కమల్ షా, తో కలిసి ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.వి.రమణమ్మ, వైఏ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రారంభించారు.ఈ సందర్భంగా నెహ్రూ యువ కేంద్ర కో ఆర్డినేటర్ నీలం.మీనాక్షి మాట్లాడుతూ, కుట్టు మిషన్ శిక్షణ మూడు నెలల పాటు ఉంటుందని, శిక్షణ పూర్తయిన అనంతరం ప్రభుత్వ సర్టిఫికెట్లను, డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ చేతుల మీదుగా అందజేస్తారని తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, టైలరింగ్ శిక్షకురాలు దాసరి భారతీదేవి, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ మీనాక్షి, నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్లు, శిక్షణ తీసుకునేందు కు హాజరైన విద్యార్థినులు పాల్గొన్నారు.

## స్వయంకృషితో ఎదిగిన రెబల్ స్టార్ కృష్ణంరాజు



మొగల్తూరు, జనవరి 20 (ప్రజాపాలన ప్రతినిధి) :మాజీ కేంద్రమంత్రి, సినీ నటుడు రెబల్ స్టార్ ఉప్పలపాటి కృష్ణంరాజు జయంతి వేడుకలను శుక్రవారం మొగల్తూరు దేవి జానకి థియటర్ వద్ద నిర్వహించారు. చింతపల్లి రవి ఆధ్వర్యంలో నరసాపురం మాజీ శాసనసభ్యుడు బండారు మాధవ నాయుడు చేతుల మీదుగా కేక్ కట్ చేశారు. అనంతరం మొగల్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మాధవ నాయుడు రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాధవ నాయుడు మాట్లాడుతూ నీతి, నిజాయితీలకు మారుపేరు కృష్ణంరాజు అని అన్నారు. స్వయంకృషితో అటు సినీరంగం, ఇటు రాజకీయాలలో నిజాయితీగా ఎదిగి ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని దక్కించుకున్న నాయకుడు కృష్ణంరాజు అని ఇంతటి గొప్ప వ్యక్తి మొగల్తూరు వాసి కావటం మనందరి అదృష్టమని అన్నారు. కేంద్ర మంత్రిగా మన ప్రాంతానికి అనేక అభివృద్ధి పనులకు కృషి చేసారని ఆయన సన్నిహిత్యంలో తాను ఎన్నో విషయాలు నేర్చుకున్నానని మాధవ నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి చిటికెల రామ్మోహనరావు, అంద్రాజు రామన్న, బస్వాని ఏడుకొండలు, కలిదిండి కుమార్ బాబు, మామిడిశెట్టి సత్యనారాయణ, నరసింహారావు, వెలిది ముక్తేశ్వర రావు, పుల్లయ్య, బొక్కా చక్రవర్తి, దాసరి లక్ష్మణరావు, రాయుడు లక్ష్మణుడు, కవురు నాగేశ్వరరావు, లక్కు శేషు, నడిపూడి కృష్ణ, కొల్లాటి హరి, కవురు రంగ, శ్రీనివాస్, రెడ్డిం శ్రీను, పులపర్తి దత్తు, చల్లా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ మోసాలపై కేసు నమోదు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసు వారు కోరారు




ప్రజాపాలన జనవరి 20 గోకవరం : మండల కేంద్రమైన గోకవరంలో స్థానిక అచ్చియ్య పేటలో నివాసం ఉంటున్న నీతి వీర వెంకట కాశీ విశ్వనాథ్ బెంగళూరులో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. కోవిడ్ 19 కారణంగా గోకవరంలోనే వర్క్ ఫ్రం హోంలో ఇంటి వద్ద ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలో అతనికి ఆన్లైన్లో జాబ్ ఉందని ఒక గుర్తు తెలియని వ్యక్తి నుంచి ఫోను రాగా అతడు ఆన్లైన్లో జాబు ఉందని నమ్మి అతడు కొ%శీ%త డబ్బును అతని ఖాతాలో జమ చేయడం జరిగింది. కొంతకాలం తర్వాత గుర్తు తెలియని వ్యక్తి కాశీ విశ్వనాద్ ను పెట్టుబడి పెట్టమని కోరగా కొంత నగదును పెట్టుబడి పెట్టాడు. అనేకసార్లు గుర్తు తెలియని వ్యక్తికి ఫోన్లు చేయగా గుర్తు తెలియని వ్యక్తి స్పందించి కొంచెం నగదు ఖాతాలో జమ చేస్తే మొత్తం డబ్బు వస్తుందని నమ్మించి సుమారు 5,30,000 రూపాయల నగదును అతని అకౌంట్లో జమ చేయడం జరిగింది. సదరు వ్యక్తి గుర్తు తెలియని వ్యక్తికి ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందించకపోవడంతో పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించి ఫిర్యాదు చేయడం జరిగింది.

## అతివేగం ప్రమాదకరం.. నిదానమే ప్రధానం.. యువతకు ఎమ్మెల్యే పిలుపు



కావలి జనవరి 20 (ప్రజాపాలన): జెండా చెట్టు సెంటర్ నుండి 34 వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలలో భాగంగా ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. తదనంతరం జెండా ఊపి కార్యక్రమాన్నీ ప్రారంభించారు. ఐదులాందర్ల సెంటర్ నుండి కావలి బిపిఎస్ సెంటర్ వరకు ర్యాలీగా బయలుదేరిన కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆర్డిఓ శీనా నాయక్ , కావలి డి.ఎస్.పి వెంకటరమణ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సుందర్ రావు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 34వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలను ప్రారంభించడం, అలాగే ట్రాఫిక్ నిబంధనలను ప్రజలు తప్పనిసరిగా పాటించాలని,కోరారు. ముఖ్యంగా యువతకు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని వివరించారు. వాహనం నడిపేటప్పుడు ముగ్గురు ప్రయాణించకూడదు అని అన్నారు. అలాగే కారు వాహనదారులు తప్పనిసరిగా సీట్ బెల్ట్ పెట్టుకుని వాహనాలను నడపాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అని వివరించారు. అతివేగం ప్రమాదకరం అని నిదనమే ప్రదానం అని అన్నారు. వాహన దారులు అందరూ నిబంధనలు అతిక్రమించకుండా భద్రతను కాపాడుకొని సురక్షితంగా గమ్యం చేరాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డిఓ శీనా నాయక్ , కావలి డి.ఎస్.పి వెంకటరమణ , ఏఎంసీ చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్ , సీఏలు, ఎస్ఐలు, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ కిరణ్ , వైయస్ ఆర్ సీపీ నాయకులు రాజా మరియు స్కూల్ యాజమాన్యం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హామీలన్నీ అమలు చేశాం.. ఆశీర్వదించండి: అంబటి రాంబాబు



సత్తెనపల్లి : ప్రజాపాలన ప్రతినిధి: సంక్షేమ పథకాల అమలులో ఒక్క అవినీతి ఆరోపణ లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకి కోట్ల రూపాయల జమ చేసి, గత మూడేళ్లలో 95 శాతం పైగా హామీలను అమలు చేశామని ప్రజల ఆశీర్వదించాలని రాష్ట్ర రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు లిఅంబటి రాంబాబులి కోరారు. శుక్రవారం 02 సచివాలయం పరిధిలో 02 వ వార్డులో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో మంత్రివర్యులు లిఅంబటి రాంబాబులి పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన గృహిణులు, వృద్ధులు, వికలాంగులతో ప్రభుత్వ సంక్షేమలబ్ధి ,పథకాలు అందుతున్న తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాలంటీర్ల సేవలపై ఆరా తీశారు. స్థానికుల నుంచి వచ్చిన సమస్యలను విని, సత్వరం వాటికి పరిష్కార మార్గాలు చూపించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రూ. 20 లక్షల నిధులతో సిసి రోడ్లు, మురుగు కాలువ నిర్మాణం , విద్యుత్ స్తంభాల ఏర్పాటు , పల్లెల్లో ఉన్నఇతర సమస్యలను పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులు అధికారులు కృషి చేయాలన్నారు. మండల స్థాయి నాయకులు, అధికారుల బృందంతో ఇంటింటికి తిరిగియోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రభుత్వం గత మూడు సంవత్సరాల్లో 95% పైగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసిందని, మీ అందరి ఆశీర్వాదంతో తిరిగి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. వార్డుల అభివృద్ధికి నిధులు సమీకరించి సమగ్ర అభివృద్ధి కి కృషిచేస్తామన్నారు. 337 కుటుంబాలను సందర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు నాయక్, చౌటేశ్వరి ,కమిషనర్ షమ్మీ, యువజన నాయకులు కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, నారాయణ ,పలు వార్డుల కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు ఉన్నారు.

## హత్యకు గురైన రాజేష్ కుటుంబానికి అండగా టి.డి.పి నాయకులు

### 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన కుడుపూడి సత్తిబాబు



రాజమహేంద్రవరం రూరల్ : ప్రజా పాలన ప్రతినిధి: ఇటీవల బ్లేడ్ బ్యాచ్ చేతిలో హత్యకు గురైన అండి బోయిన రాజేష్ కుటుంబానికి టి.డి.పి సాధికారసమితి శెట్టిబలిజ విభాగం రాష్ట్ర అధ్యక్షులు కుడుపూడి సత్తిబాబు 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు. శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, రాజమహేంద్రవరం రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్యచౌదరి గారితో కలసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా గోరంట్ల బుచ్చియ్య చౌదరీ బాధిత కుటుంబానికి ఇల్లు మంజూరయ్యే విధంగా అధికారులతో మాట్లాడతామని అన్నారు. రెడ్డి సుబ్రహ్మణ్యం సీఐ మంగాదేవితో ఫోన్లో మాట్లాడి రాజేష్ ను హత్య చేసిన వారికి కఠినశిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన రాజేష్ కుటుంబానికి టి.డి.పి బి.సి ఫెడరేషన్ శెట్టిబలిజ విభాగం అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మాజీ సర్పంచ్ పెన్నింటి ఏకబాబు, పండూరి అప్పారావు, చెల్లుబోయిన శ్రీనివాస్. వై. ధర్మరాజు, ఎస్. శ్రీనివాస రెడ్డి, నాళ్ళ రమేష్, తలారి మూర్తి, బత్తిన బ్రదర్స్, ఇళ్ళ రాంబాబు బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఉన్నారు.

## వైసీపీలో కష్టానికి తగిన ఫలితం ఉంటుంది..

### అనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి



కాకినాడ ప్రజాపాలన ప్రతినిధి: అనపర్తి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ గా నియమితులైన సబ్బెళ్ళ కృష్ణారెడ్డికి పెదపూడి మండలం సోషల్ మీడియా కో కన్వీనర్ సాంబత్తుల చంటి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం తూర్పు గోదావరి జిల్లా, అనపర్తి వైసీపీ కార్యాలయంలో కాండ్రేగుల గ్రామానికి చెందిన సాంబత్తుల చంటి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సబ్బెళ్ళ కృష్ణారెడ్డికి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సబ్బెళ్ల మాట్లాడుతూ పార్టీ అభివృద్ధిని ఆకాంక్షించి పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తని గుర్తింపునిస్తుందన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి గెలుపుకు అహర్నిశలు కృషి చేసిన తనను గుర్తించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పదవితో సత్కరించిందని పేర్కొన్నారు. కష్టపడిన వారిని గుర్తించడంలో ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, ఆదిలక్ష్మీ దంపతులకు సాటిలేరని కొనియాడారు. పార్టీ శ్రేణులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి వచ్చేలా కృషి చేస్తామని చంటి తెలిపారు. అనంతరం బోకేలు ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాండ్రేగుల అంబేద్కర్ యూత్ సభ్యులు, పి.శ్రీను, బి. ప్రవీణ్, కే.అజయ్ కుమార్, డి.కలెక్టర్, గంటి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలి: ఎమ్మేల్యే.సింహాద్రి రమేష్ బాబు



రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గ్రామ వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పథకాలను తెలియపరిచి అభివృద్ధిని తెలియజేయాలని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు సూచించారు. శుక్రవారం కోడూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శాఖ అధికారులతోనూ గ్రామ వాలంటీర్లతో సమావేశమై నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ....ప్రతిపక్షాలు అభివృద్ధిని చూసి ఓర్వలేక లేనిపోని ఆరోపణలు చేయడం తప్ప మరేమీ లేదన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు లేనిపోని రాధాంతాలు చేసి అధికార పార్టీ నాయకులను రెచ్చగొడుతున్నారని ఇది సమంజసం కాదని హితవు పలికారు. ఈ సమావేశంలో అధికారులకు వాలంటీర్లకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిశీలకులు కడవకొల్లు నరసింహారావు ,కోడూరు గ్రామపంచాయతీ సర్పంచ్ వెన్నా షైనిప్రసాదు, దివి మార్కెట్ యార్డ్ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు,యాదవ రెడ్డి వెంకట సత్యనారాయణ,వివిధ శాఖ అధికారులు, నాయకులు వాలంటీర్లు పాల్గొన్నారు.

## మైనార్టీలకు స్మశాన వాటిక ఏర్పాటు చేయండి మహా ప్రభో



ప్రజాపాలన జనవరి 20 గోకవరం : మండలం అచ్యుతాపురం గ్రామంలో మైనార్టీ కుటుంబాలు నివసిస్తూ వస్తున్నారు కాలాన్ని బట్టి మానవ మనుగడ చివరి దశకు చేరే సమయం ఆసనం అవడంతో మానవాళ్ళకు చివరి గమ్యస్థానమైన స్మశాన వాటికకు చేరవలసిన పరిస్థితి ఎంతైనా ఉంది. అచ్యుతాపురం గ్రామంలో మైనార్టీ కుటుంబాలకు కనీసం ఒక సెంటు స్మశాన వాటికకు స్థలం కూడా లేదని గ్రామంలో ముస్లిం సోదరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం ఒక మహిళ మృతదేహాన్ని గ్రామంలో స్మశాన వాటిక సదుపాయం లేకపోవడంతో ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న గోకవరం తరలించారు. గోకవరం మసీద్ సభ్యుల ఆధ్వర్యంలో (జనజా) మృతదేహాన్ని గోకవరం ముస్లిం స్మశాన వాటికలో దహనం చేశారు. గోకవరం మండలం అచ్చుతాపురం గ్రామంలో నివసిస్తున్న మైనార్టీ కుటుంబాలు తీవ్ర ఆందోళన చెందుతూ తమ ఆవేదనను అర్థం చేసుకొని మాకు చిన్న స్మశానవాటికకు చిన్న జాగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వ అధికారాన్ని కోరుతున్నారు. ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న మాకు ఈ యొక్క స్మశాన వాటిక అభివృద్ధికి చిన్న చూపు చూస్తుందని వాపోతున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్మశాన వాటిక స్థలం కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మృతి



ప్రజాపాలన జనవరి 20. గోకవరం :మండల కేంద్ర మైన గోకవరం లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అట్లా వెంకటేశ్వరరావు (55) ఆకస్మికంగా మృతి చెందారు. వెంకటేశ్వర కు గురు వారం రాత్రి గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. వెంకటేశ్వర కు భార్య ముగ్గురు సంతానం ఉన్నారు. వెంకటేశ్వరరావు ఆకస్మిక మృతి చెందడం పట్ల లారీ ఓనర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు దాసరి తమ్మనదొర, సుంకర వెంకటరమణ, దాసరి వెంకటేశ్వరరావు, గొల్లపల్లి ప్రభాకర్ రావు గోకవరం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, జడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్, మాజీ ఎంపీటీసీలు పులపర్తి బుజ్జి, వరసాల ప్రసాద్, మాజీ జెడ్పిటిసి పాలూరి బోసు బాబు, కర్రీ సూరారెడ్డి మరియు లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన
సంపాదకీయం
శనివారం 21, జనవరి 2023

# సమానత్వం సమాధి కాలేదా?

గొప్ప కవితా పాదాలు కదూ! ఆనాటి సోవియట్ రష్యా శ్రీశ్రీ లాంటి కవులతో గొప్ప కవితాగానాన్ని చేయించింది. స్వాతంత్ర్యం, సమభావం, సౌభ్రాతృత్వం పునాదులై రష్యాలో ఒక నూతన సమాజం వికసిస్తోందని ఎందరో నమ్మారు. అలాంటి సమాజాల కోసం తమ శక్తియుక్తులు ధారపోశారు. నిజానికి స్వాతంత్ర్యం, సమభావం, సౌభ్రాతృత్వం.. అన్నవి ఫ్రెంచ్ విప్లవ ఆకాంక్షలు. ఫ్రెంచ్ విప్లవం ఎప్పుడో 1789లో జరిగింది. అప్పటి నుంచి ఎన్నో ఉద్యమాలు. ఎన్నో ఆందోళనలు. ఎన్నో హింసాత్మక పోరాటాలు. ఎన్నో అహింసాత్మక నిరసనలు! ఆ ఆకాంక్షలు సమపాళ్లలో కలసిన సమాజం ఇప్పటికీ ఏర్పడలేదు. స్వేచ్ఛ ఉన్న చోట సమానత్వం అంతంత మాత్రమైంది. సమసమాజం పేరుతో ఏర్పడిన రాజ్యాల్లో స్వేచ్ఛ కనుమరుగైంది. ఎన్నో ఆశలురేపిన రష్యా, తూర్పు యూరపు దేశాల్లోని సోషలిస్టు ప్రభుత్వాలు 1989 తర్వాత పేకమేడల్లా కూలిపోయాయి. అంతకు ముందు దాదాపు పదేళ్ల కిందట అమెరికాలో రోనాల్డ్ రీగన్, బ్రిటన్‌లో మార్గరెట్ థాచర్‌లు రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఏర్పడిన సంక్షేమ రాజ్య పునాదులను కూల్చటం మొదలుపెట్టారు. వ్యాపారాన్నీ, పరిశ్రమలనూ ప్రభుత్వాలు నియంత్రించటం వల్లే ఆర్థికాభివృద్ధి మందగించిందన్న ప్రచారం మొదలైంది. వ్యాపార అనుకూల విధానాల రూపకల్పనకే ప్రభుత్వం పరిమితం అవ్వాలని ఆర్థికవేత్తలు వాదించారు. ప్రపంచబ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థల ప్రోద్బలంతో సరళీకృత ఆర్థిక విధానాలు అన్ని దేశాలను చుట్టుముట్టాయి. రీగన్, థాచర్ల నిర్ణయాలపై చాలా విశ్లేషణలు వచ్చాయి. పాశ్చాత్య దేశాలు రెండో ప్రపంచ యుద్ధం తర్వాత పాతికేళ్లపాటు అద్భుత ప్రగతిని సాధించాయి. దాన్నొక స్వర్ణయుగంగా భావించారు. ఆనాటి వృద్ధి రేటును ఇప్పటికీ ఆ సమాజాలు అందుకోలేదు. ప్రజల జీవితాల్లో ఎన్నో సౌకర్యాలు వచ్చాయి. ప్రమాణాలు పెరిగాయి. ఉద్యోగ కల్పన విస్తృతంగా జరిగింది. నిరుద్యోగం కనిష్ఠ స్థాయికి చేరుకుంది. విద్యావకాశాలు విస్తరించాయి. సామాజిక భద్రతా పథకాలు ఎన్నో వచ్చాయి. 1970ల్లో పరిస్థితి మారటం మొదలైంది. ఆర్థిక పురోగతి మందగించింది. 1973%--%74 నాటి చమురు సంక్షోభం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపివేసింది. చమురు ధరలు 300 శాతం పెరిగాయి. ఈ పరిణామాలతో 1980 నాటికి స్వర్ణయుగం కాస్తా సంక్షోభయుగంగా మారింది. నిరుద్యోగం, ధరలు పెరిగాయి. వస్తువులకు డిమాండ్ తగ్గింది. సంక్షేమ పథకాల ఖర్చు తగ్గాలన్న వాదన కార్పొరేట్ వర్గాల నుంచి మొదలైంది. పన్నుల తగ్గింపు కోసం డిమాండ్లు తలెత్తాయి. రీగన్, థాచర్ల దాడికి నేపథ్యం ఆ సంక్షోభమే. సోవియట్ రష్యా పతనం.. చైనాలో ఆర్థిక సంస్కరణలు ఊపందుకున్న తర్వాత సమానత్వం గురించి ఎవరు మాట్లాడినా కాలం పోకడలు తెలియని అమాయకులుగా భావించటం పరిపాటైంది. ఎంతో ప్రభావం కల్గించిన ఈ భావ వెల్లువలో పడిపోయిన మనకు ఫ్రెంచ్ విప్లవ ఆకాంక్షల దిశగా ప్రపంచం ప్రయాణం ఆగలేదని ఎవరైనా చెబితే ఆశ్చర్యపోతాం. ఎందుకంటే ప్రపంచీకరణ, క్యాపిటలిజం పరిధులను దాటి మానవజాతి ముందుకు వెళ్లలేదని చెప్పే సిద్ధాంతాలు ఇప్పటికే బోలెడు వచ్చాయి. ఫ్రాన్సిస్ ఫుకుయామా అనే రాజకీయ శాస్త్రవేత్త 1992లో 'ది ఎండ్ అఫ్ హిస్టరీ అండ్ ద లాస్ట్ మ్యాన్' అన్న పేరుతో రాసిన పుస్తకం సృష్టించిన సంచలనం అంతా ఇంతాకాదు. బహుళ పార్టీ ప్రజాస్వామ్యం, స్వేచ్ఛా మార్కెట్ ఆర్థిక వ్యవస్థలకు తిరుగులేదని ఫుకుయామా బలంగా వాదించారు. సోషలిస్టు రాజ్యాలు కుప్పకూలటంతో ఇది రుజువైందని చెప్పారు. దాన్నే ది ఎండ్ ఆఫ్ హిస్టరీగా వర్ణించాడు. ఈ నేపథ్యంలో కొత్త ఒరవడితో ఈ మధ్య తాజాగా ఒక పుస్తకం వచ్చింది. థామస్ పికెటీ అనే ఫ్రెంచ్ ఆర్థికవేత్త దీని రచయిత. ఏ బ్రీఫ్ హిస్టరీ ఆఫ్ ఈక్వాలిటీ దాని పేరు. దేశదేశాల్లో అసమానత్వ లెక్కల గురించి తెలుసుకోవాలంటే టక్కున గుర్తుకు వచ్చే మొదటి పేరు పికెటీది. 2007%--%08 ఆర్థిక సంక్షోభం తర్వాత ఆర్థిక సరళీకృత విధానాల సమర్థతపై చాలా మందికి సందేహాలు మొదలయ్యాయి. ఆ తర్వాత పికెటీ రాసిన పుస్తకాలకు చాలా ప్రాచుర్యం వచ్చింది. పికెటీ వాదనలో సంక్లిష్టత ఏమీ లేదు. సమానత్వం కోసం యుద్ధం చాలా కాలం క్రితమే ప్రారంభమైందనీ, 21వ శతాబ్దంలోనూ దాన్ని కొనసాగిస్తే ఇప్పుడు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలనుంచి ప్రపంచం గట్టెక్కనున్నదని పికెటీ వాదన. అందుకోసం గణాంకాల గనిని మనముందు పెట్టారు. కాస్త తొంగిచూస్తే అందులో ఎన్నో విశేషాలు కనపడతాయి. చరిత్ర కొత్తగా కనిపిస్తుంది. ఆశ్చర్యంగా అనిపించినా 18వ శతాబ్దం చివరి నుంచి మొదలైన ఉద్యమాల వల్ల 2020ల నాటికి సమానత్వం వైపుగా ప్రపంచం బాగానే పురోగమించింది. మధ్యలో అడ్డంకులు, వెనుకంజలు, ఎదురు దెబ్బలు ఉన్నాయి. 200 ఏళ్లను స్థూల దృష్టితో చూస్తే చరిత్ర ఆశావహంగానే కనపడుతుంది. ఫ్రాన్స్‌నే ఉదాహరణగా తీసుకుంటే 1810లో జనాభాలో ఒక శాతం ఉన్న మహా శ్రీమంతుల చేతుల్లో 45 శాతం ఆస్తులు ఉండేవి. 1910 నాటికి అవి 55 శాతానికి చేరుకున్నాయి. ఈ తేడాని చూస్తే పికెటీ అంచనాలు తప్పాయని మనకు తడుతుంది. కానీ అది నిజం కాదు. ఇందుకు కారణముంది. ఈ వందేళ్ల కాలంలో ఆసియా, ఆఫ్రికా ఖండాలను తమ ప్రత్యక్ష, పరోక్ష పాలన కిందకు యూరపు దేశాలు తెచ్చుకున్నాయి. అక్కడి వనరులను, శ్రమశక్తిని దోచుకోవటంతో యూరపులోని ధనికుల సంపద బాగా పెరిగింది. ఫ్రాన్స్ కూడా అందులో భాగమే. 1914 తర్వాత దీనికి అడ్డుకట్ట మొదలైంది. 1914 నుంచి 1980 వరకూ జరిగిన సామాజిక, రాజకీయ పోరాటాలు అనేక దేశాలను కుదిపేశాయి. వలస పాలనకు వ్యతిరేకంగా ఉద్యమాలు మొదలయ్యాయి. రష్యా విప్లవంతో సోషలిస్టు సిద్ధాంతం విస్తరించింది. పౌర హక్కులు, జీతభత్యాల పెంపు కోసం అన్ని రంగాల్లో యూనియన్లు, అసోసియేషన్లు వెలిశాయి. రెండు ప్రపంచ యుద్ధాల మధ్య కాలంలో ఫాసిజం, నాజీయిజం.. ఆర్థిక మాంద్యం... కమ్ముకొస్తున్న కమ్యూనిస్టు భూతం.. ఇలా వ్యవస్థలను కిందామీద చేసే ఎన్నో పరిణామాలు జరిగాయి. పాత పద్ధతులు సాగవని ప్రభుత్వాలకు, పాలక వర్గాలకు అర్థమైంది. సంపదలను, ఆదాయాలను వివిధ వర్గాలకు ఎంతోకొంత పంచే కొత్త విధానాలను అమలుపరచాయి. అందుకే 1980 నాటికి ఒక శాతం మహాశ్రీమంతుల ఆస్తులు 20శాతానికి పడిపోయాయి. ఆ తర్వాత ప్రపంచీకరణ వల్ల అసమానతలు పెరిగి 2020 నాటికి అవి 25 శాతానికి చేరినా పూర్వస్థాయికి వెళ్లలేదు. ఇక్కడ ఒక సంగతి చెప్పుకోవాలి. పికెటీ ఇచ్చిన ఉదాహరణలు చాలా వరకూ ఫ్రాన్స్, యూరపు, అమెరికాకు చెందినవి. అంతమాత్రాన అతని నిర్ధారణలు ఇతర దేశాలకు వర్తించనివిగా భావించలేం. అంకెల్లో తేడాలు ఉండొచ్చు. పరిణామం మాత్రం ఒకే దిశగా సాగింది. మహాశ్రీమంతులకు తోడు ఇతర ధనవంతులను కలుపుకొంటే జనాభాలో వారి సంఖ్య 10 శాతం ఉంటుంది. మొదటి ప్రపంచ యుద్ధం (1914) ఆరంభం నాటికి వీరి చేతుల్లో 85 శాతం ఆస్తులు ఉన్నాయి. 2020 నాటికి అవి 55 శాతానికి పరిమితం అయ్యాయి. మరి తగ్గిన ధనిక వర్గం ఆస్తులు ఎవరి చేతుల్లోకి వెళ్లాయి? మధ్యతరగతికి చేరాయి. 40 శాతం మధ్యతరగతి చేతుల్లో ప్రస్తుతం అంతే శాతం ఆస్తులు ఉన్నాయి. మిగతా 50శాతం ప్రజల దగ్గరున్న ఆస్తులు అయిదు శాతం మాత్రమే.

# కుల సంపదను లెక్కించండి - పంచండి

భారతదేశంలో సాంఘిక అసమానతలు తగ్గాలంటే కుల గణనతో పాటు కుల సంపద గణన కూడా జలగాల్సి ఉంది. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఈ కులగణనకు పూనుకోవడం అందుకు 500 కోట్లు కేటాయించడం సామాజిక పరిణామానికి తప్పక దోహదం చేస్తుంది. మొదటి నుంచీ భారత ప్రభుత్వం ఓ.బి.సి.ల పట్ల, ఎస్సీల పట్ల చాలా నిర్లక్ష్యం వహిస్తూ వచ్చింది. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ శూద్రుల - అతిశూద్రుల సామాజిక న్యాయం కోసం బహుముఖంగా పోరాడుతూ వచ్చాడు. మొదట షెడ్యూల్ క్యాస్ట్ అండ్ షెడ్యూల్ ట్రైబ్స్‌కు ఉన్న కొలమానాలను భారతదేశ వ్యాప్తంగా క్రోడీకరించింది ఆయనే. జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, బాబు రాజేంద్రప్రసాద్, సావర్కర్ వీళ్ళందరూ భావిస్తూ వచ్చారు. నిజానికి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, లోహియా వీరిరువురు ఈ కుల గణన విషయంలో గట్టిగా పట్టుపట్టారు. ఎస్సీ, ఎస్టీ, బి.సి.లు అందరూ హిందువులే అనే వాదనలో బ్రాహ్మణవాదం ఉంది అని వీరు పసిగట్టారు. అది ఒక సందర్భంలో ఎస్సీలను హరిజనులు లేదా దేవుని బిడ్డలు అని చెప్పినప్పుడు అంబేద్కర్ అంటరాని వారు దేవుని బిడ్డలు అయితే మరి మిగిలిన వారందరూ దెయ్యం బిడ్డలా అని ప్రశ్నించాడు. ఈ సందర్భంలో మాట్లాడుతూ ఇప్పటికైనా భారతదేశాన్ని మనం మార్చుకోవాలి. సామాజిక న్యాయాన్ని పాలనలో తీసుకురావాలంటే తప్పకుండ ఆ కులగణన జరగాలి. అందరికీ భూమి హక్కు వచ్చినప్పుడే సమానత చేకూరుతుంది. వ్యవసాయం ప్రభుత్వ పరిశ్రమగా ఉండాలి. ప్రభుత్వాధీనంలోకి దేశంలోని భూమిని తీసుకురావాలి. అప్పుడే భూస్వామి, భూమిలేని పేద వ్యవసాయ కూలీ, కౌలుదారుడు అనే బేధాలు తొలగిపోతాయన్నాడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్. అయినా హిందూ మత భావన జాతి వ్యతిరిక్తతమైనదని ఆయన ప్రకటించాడు. సాంఘిక, ఆర్థిక ప్రజాస్వామ్యం లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యానికి మనుగడలేదు అని ప్రకటించాడు. దేన్నైనా అమ్ముకోండి గానీ ఆత్మాభిమానాన్ని మాత్రం అమ్ముకోవద్దని శూద్రులకు అతిశూద్రులకు చాటి చెప్పాడు. నిజానికి బీహార్ బౌద్ధ భూమి. అక్కడ బి.సి.లుగా చెప్పబడుతున్న అనేక కులాల వారు కొన్ని శతాబ్దాలు బౌద్ధులే. భారతదేశంలో వున్న శిల్పాలన్నీ దళితులు, బౌద్ధులు చెక్కారు. నిజానికి భారతదేశంలో దళితులు, బహుజనులు కొన్ని శతాబ్దాలు బౌద్ధంలోనే వున్నారు. పైగా వారు బౌద్ధ కవులుగా, బౌద్ధ తాత్వికులుగా, బౌద్ధ శిల్పులుగా, బౌద్ధ భిక్షువులుగా జీవించారు. బి.సి.లు హిందువులుగా మారింది క్రీ.శ. 6వ శతాబ్ధం తరువాతే. క్రీ.శ. 6వ శతాబ్ధం ప్రాంతంలో భాగవతాన్ని సృష్టించారు. అందులో కృష్ణుని పాత్ర సృష్టించారు. కృష్ణుడు యాదవుడని బహు భార్యత్వాన్ని ఆయనకి ఆపాదించారు. భగవద్గీతను కూడా ఆయన చేత చెప్పించారు. అప్పటి నుండే యాదవులు హిందువులుగా మారడం ప్రారంభించారు. భగవద్గీత బుద్ధుని పరిణామవాదానికి ప్రకృతివాదానికి భిన్నంగా చెప్పబడింది. బుద్ధుడు ఏదీ నిత్యం కాదని, మిశ్రతమైనదేది శాశ్వతం కాదని చెప్పాడు. ఆ అంశాన్ని వివరిస్తూ అంబేద్కర్ దీనికి అసంగుని వివరణ ఇలా యిచ్చారు. "ఒక దాని ఆధారంగా మరొకటి ఏర్పడిన మిశ్రమంలో ఏ ఒక్కటి స్వయం శక్తి కలిగి వుండజాలదు. మిశ్రమం విడిపోయినప్పుడు అందలి ధాతువులు సహితం నాశనమైపోవడం అనివార్యమౌతుందని, "మన్ను, నీరు, నిప్పు, వాయువుల మిశ్రమమే జీవి. ఈ నాలుగు ధాతువులు విడిపోయినప్పుడు జీవి విగతమౌతుందని, దానినే మిశ్రమ పదార్థ అనిత్యతత్వం అంటారని "ఒక వ్యక్తి శాశ్వతమెలా అవుతాడన్నది" ఈ శాస్త్రం వివరిస్తుందని అంబేద్కర్ శాస్త్రీయంగా క్రోడీకరించాడు. నిజానికి యాదవులు వ్యవసాయకులం గొర్రెల కాపరులుగా వున్నారు. భగవద్గీత వచ్చాక వారిలో భూస్వామ్య ఆధిపత్యం వచ్చింది. బౌద్ధ భావం తగ్గింది. నిజానికి కమ్మరి, కుమ్మరి, చాకలి, మంగలి వారంతా శాతవాహనులుగా, రజకులుగా, నాయీ బ్రాహ్మణులుగా తమనుతాము



ఆర్యీకరించుకోవడానికి, బ్రాహ్మణీకరించుకోవడానికి, భాగవత, రామాయణ, భారతాల కథలు బుర్రలకు ఎక్కించుకొన్నాకే బి.సి. కులాలు హిందువులుగా మారారు. నిజానికి సామాజిక సాంస్కృతిక మొదటి విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే. పూలే జీవితం నుండి ఈనాటి యస్.సి, యస్.టి., బి.సి.లు నేర్చుకోవల్సింది ఎంతో వుంది. ఆయన తండ్రి పునాలో పీష్వాలకు పూలమాలలు కట్టి అమ్ముతుండేవారు. ఈ వృత్తి నుంచే వీరికి 'పూలేలు' అనే పేరు వచ్చింది. ప్రాథమిక విద్య పూర్తయిన తర్వాత మరలా తండ్రికి వృత్తిలో సహకరించవలసి వచ్చింది. 1841 సం॥లో ఆయన తన చదువు మరలా ప్రారంభించాడు. పూనాలో స్కాటిష్ మిషన్స్ హైస్కూలులో చదివాడు. థామస్ పైన్ రాసిన "ది రైట్స్ ఆఫ్ మ్యాన్" ఆయన జీవితంలో గొప్ప మార్పుకు మూలమైంది. మానవులు తాము కోల్పోయిన హక్కుల కోసం పోరాటం చేయడం ద్వారానే తమను తాము విముక్తి చేసుకోగలరని ఆయన భావించారు. ఇక ఆ తరువాత ఆయన పోరాటం ఆగలేదు. అస్పృశ్యులుగా పేర్కొనబడిన దళితులు మొదటి నుండి హిందూ సమాజంపై ఏదో ఒక రూపంలో తిరగబడుతూనే వున్నారు. శూద్రుల్లో ఒక భాగంగా వున్న బి.సి.లు మాత్రం హిందూ సామాజిక బానిసత్వాన్ని అంగీకరించి భావజాల రంగంలో ప్రధానంగా బానిసలుగా వున్నారు. దీన్ని తిప్పికొట్టారు. జ్యోతిరావు పూలే. బి.సి.లు హిందువులు కాదని నొక్కి చెప్పాడు. ఇకపోతే నితీష్ కుమార్ లోహియా వాది. అత్యంత సీనియర్‌గా వున్న బీహార్ ముఖ్యమంత్రి మండల్ కమిషన్ రిపోర్టు అనుసరణను వ్యతిరేకించి జనతా పార్టీ నుండి జన సంఘ్ భారతీయ జనతాపార్టీ బి.సి.రిజర్వేషన్లకు, ఎస్.సి., ఎస్.టి. రిజర్వేషన్లకు వ్యతిరేకమైన మనువాద పార్టీ అని తెలుసు. ఈ రోజు కుల గణనకు శ్రీకారం చుట్టడం ఒక సామాజిక రాజకీయమైన మార్పుకు దోహదం చేస్తుందనక తప్పదు. ఇకపోతే యాదవులు బీహార్‌లో భూస్వామ్య కులం భారతదేశంలో బ్రాహ్మణులకు అధికారంలో పెద్ద వాటా వుంది. వైశ్యులు అన్ని కులాల కంటే ధనవంతులు, క్షత్రియులు భూస్వామ్య పెట్టుబడిదారులుగా రూపొందారు. ఇక అన్ని రాష్ట్రాల్లో భూమిగల కులాలు రాజ్యాధికారంలో వున్నాయి. వీరి జనాభా తగ్గిపోతుంది. దళిత బహుజన మైనార్టీల జనాభా పెరుగుతుంది. పై నాలుగు వర్ణాలకు సంపద పెరుగుతోంది. భూమి ఆధిపత్యంలో ఆయా రాష్ట్రాల్లో ఆధిపత్య కులాలు ఏర్పడ్డాయి. మన రాష్ట్రాలు కమ్మ, రెడ్డి, రాజు వంటి కులాలు భూస్వామ్య కులాలు రాజ్యాధికారంలో వున్నాయి. వారి సంఖ్య ఆయా జిల్లాల్లోనే వుంది. వారు మొత్తం రాష్ట్రాన్ని పాలించగలుగుతున్నారు. ఆయా రాష్ట్రాల్లో ఆధిపత్య కులాలు కొన్ని జిల్లాలకే పరిమితమై వున్నాయి. ఆయా కులాలకు బంగారం, వెండి, భూమి ఇతర సంపద పెద్ద ఎత్తున పోగు చేయబడింది. కూలినాలీ చేసుకొనే వారికి 40 కోట్ల మందికి ఇళ్లే లేవు. ఆధిపత్య కులాల సంపద తేలితేనే సమ సమాజ రూప కల్పనకు ప్రణాళిక రూపొందించుకుని భూమి పంచడానికి ఇతర సంపద పంచడానికి ఆధిపత్య కులాలు సిద్ధంగా లేకపోగా నామమాత్రపు రిజర్వేషన్లకు ఈర్ష్య పడుతున్నారు. బీహార్ జనాభా పన్నెండు కోట్ల డెబ్బై లక్షల మంది. 38 జిల్లాల్లో రెండు యాభై ఎనిమిది లక్షల కుటుంబాలుగా జీవిస్తున్నార. 16% ఎస్సీలు, 48% ఓబిసీలు, 17% ముస్లీమ్‌లు, 1.28% ఎస్టీలు జీవిస్తున్నారు. ఇప్పుడు కులాల శాతాలు కూడా బయటకు వస్తాయి. అయితే బీహార్‌లో స్త్రీల పరిస్థితి ఎందుకు ధారుణంగా వుంది? ఎందుకు వారు నిరక్ష్యరాస్యులుగా వున్నారు. దళితులపై అక్కడ నిరంతరం దాడులు ఎందుకు జరుగుతున్నాయి. భారతదేశంలో 1871 లోనే బ్రిటీష్ ప్రభుత్వం ఎందుకు కుల గణన చేపట్టారు. అసలు ఇంగ్లీషు వాళ్ళకు భారతదేశం అర్థం అయ్యిందా? వర్ణాలుగా, కులాలుగా, అస్పృశ్యులుగా వున్న భారతీయ పాలకులు కావాలంటే వీరికి ఆర్థిక సామాజిక, సాంస్కృతిక, రాజకీయ స్పృహ కావాల్సివుంది. ఈ కుల గణనకు శూద్రులకు, అతి శూద్రులకు సామాజిక స్పృహ వస్తుందని మహాత్మాపూలే నడిపిన సత్యశోధక్ సమాజ్ పేర్కొంది. భారతదేశంలో బి.సి.లు, ఎస్సీలు, ముస్లీమ్‌లు అణగద్రొక్కబడడానికి కారణం ఆర్.ఎస్.ఎస్. హిందూ భావజాలం అని చెప్పక తప్పదు. డా॥ బి.ఆర్.అంబేద్కర్ చాతుర్వర్ణ వ్యవస్తే తప్పు అని చాతుర్వర్ణ వ్యవస్థను రక్షించాలంటే శూద్రులు అతిశూద్రుల్ని అణగద్రొక్కడమే వారి మార్గంగా చెప్పుకొన్నారని దీనికి వారు రాముని చర్యలను ఉదాహరణగా చూపిస్తారని చెప్పాడు. డా॥బి.ఆర్.అంబేద్కర్ ఈ విషయాన్ని తన కుల నిర్మూలనలో లోతైన చర్చ చేశారు. రాముడు శంభుకుడిని వధించిన ఉదంతం బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులకు శూద్రుల పట్లనున్న ద్వేష భావాన్ని తెలియజేస్తుందని ఆయన స్పష్టంగా చెప్పారు. తమకుల నిర్మూలన గ్రంథంలో ఈ విషయం మీద చర్చిస్తూ....

"చాతుర్వర్ణ వ్యవస్థ ఏర్పాటు విషయంలో మరో ఇబ్బంది వుంది. చాతుర్వర్ణ వ్యవస్థ ఏర్పడిందే అనుకొందాం. ఏర్పడిన తరవాత దానిని నిర్వహించడం ఎలా? ఈ చాతుర్వర్ణాలను ఖచ్చితంగా అమలుపరచాలంటే దానికోసం ఆ ప్రక్కనే ఒక నేర విచారణ శాఖను కూడా ఏర్పాటు చేసుకోవలసి వుంటుంది. మానవుల్ని నాలుగు వర్ణాలుగా విభజించడం అంటే అది మానవ స్వభావానికే విరుద్ధం కనుక, వర్ణ సాంకర్యం తప్పదు. కనుక, అందుకోసం ఒక శిక్షాస్మృతి లేకపోతే, చాతుర్వర్ణ పద్ధతి ఎక్కడికక్కడే కూలిపోక తప్పదు. చాతుర్వర్ణ పద్ధతుల్లో స్వభావసిద్ధమైన మంచి ఏమీ లేదు. పైగా, అది మానవ స్వభావానికి విరుద్ధం. అందువల్ల ఆ స్వశక్తి మీద నిలవడం సాధ్యం కాదు. కాగా చట్టం ద్వారా దానిని అమలు పరచవలసి వుంది. శాసనమూ, శిక్షా లేకుండా, చాతుర్వర్ణ వ్యవస్థ బ్రతకజాలదన్న సత్యం, రామాయణంలోని శంబుక వధ ఉదంతం నిరూపించింది. కొంతమంది ఈ విషయంలో రాముణ్ణి నిందిస్తారు. రాముడు తనకు తానే నిస్కారణంగా శంబుకుడ్ని చంపాడని వారి ఉద్దేశ్యం. శంబుక వధ విషయంలో రాముణ్ణి నిందించడం పరిస్థితిని పూర్తిగా అపార్థం చేసుకోవడమే. రామరాజ్యం చాతుర్వర్ణ వ్యవస్థను కాపాడవలసి వుంది. శంభుకుడు శూద్రుడు అతడు తన వర్ణ ధర్మాన్ని విడిచిపెట్టి బ్రాహ్మణుడు కావాలని ప్రయత్నించాడు. అది వర్ణ సాంకర్యమే కనుక, శిక్షా పాత్రమే కనుక, అతనిని చంపడం రాముడికి తప్పదు. అలా శంబుకుడ్ని చంపటానికి కారణం అది. ఈ ఉదంతం వల్ల మనకు తెలుస్తున్నదేమిటంటే చాతుర్వర్ణ వ్యవస్థ అమలు జరిపి, దానిని సక్రమంగా నిర్వహించాలంటే సాధారణ శిక్షలేకాదు, మరణశిక్షలు కూడా అవసరం అవుతాయి. అందుకే రాముడు మరణ శిక్షకంటే తక్కువ శిక్షను విధించలేకపోయాడు. అందుకే వేదం చదివిన శూద్రుడి నాలుక కొయ్యాలి, వేదం విన్న శూద్రుడి చెవిలో సీసం కరిగించిపోయాలి. మొదలైన కఠినమైన శిక్షలను మనుస్మృతి విధించింది. కాగా, చాతుర్వర్ణ వ్యవస్థను అమలులో పెడతామని చెప్పుతున్న వాళ్ళు ఇరవయ్యో శతాబ్దంలో ఆధునిక సమాజంలోని మానవులకు ఖచ్చితంగా నాలుగు భాగాలుగా విభజించగలమనీ, మనుస్మృతి చెప్పిన శిక్షలను అమలు పరచగలమనీ హామీ ఇవ్వవలసి వుంటుంది. డా॥బి.ఆర్.అంబేద్కర్ ఆర్.ఎస్.ఎస్. విశ్వహిందూ పరిషత్ బి.జె.పి. ఆంతర్యాన్ని కనిపెట్టారు. రాముడు శంబుకున్ని చంపాడు కాబట్టి అన్ని విశ్వవిద్యాలయాల్లో శూద్ర అతిశూద్ర మైనార్టీల రీత్యా వ్యవస్థ మీద దాడులు జరుగుతున్నాయి. మేమే చదువుకోవాలి, ఇంకొకరు చదువుకోకూడదు. మాకే భూములుండాలి, మరొకరికి భూములుండకూడదు మాకే బంగారం వుండాలి, వేరే వారికి వుండకూడదు, మాకే రాజ్యాధిపత్యం వుండాలి, వేరే వారికి రాజ్యాధిపత్యం వుండకూడదు అనే ఈ భావాల మనువాద భావాలు ఇవి ఏ కులం వారికి వున్నా అవి రాజ్యాంగ విరుద్ధమైనవి. రాజ్యాంగానికి వ్యతిరేకంగా జీవిస్తున్న అగ్రవర్ణ ఆధిపత్య బ్రాహ్మణవాదులు నిషేధిత సంస్థల నుండి ఆవిర్భవించినవారే. వారెప్పుడూ రాజ్యాంగానికి బాధ్యులుగా లేరు. రాజ్యాంగాన్ని ఉల్లంఘించే మార్గంలో వారు నడుస్తున్నారు. వారికి మాట్లాడే స్వేచ్ఛను రాజ్యాంగం ఇచ్చిందని వారికి తెలియదు. అందుకే డా॥బి.ఆర్.అంబేద్కర్, లోహియా, మహాత్మాపూలే, పెరియార్ రామస్వామి నాయకర్ బుద్ధుని మార్గంలో నడిచారు. ఇప్పుడు మనం బౌద్ధ భారతాన్ని నిర్మించుకోవాలి. బి.సి., ఎస్.సి., ఎస్.టి. మైనార్టీలు ఉత్పత్తి శక్తులు వారిని పేదరికంలో వుంచి, వారిని దుఃఖంలో వుంచి ఎవరైనా రాజ్యాంగేతరులుగా పరిపాలించాలని అనుకుంటే అది వట్టి భ్రమే. రాజ్యాంగంలోని 15వ ఆర్టికల్ ఈ విధంగా చెబుతుంది. కుల, మత, లింగ, పుట్టిన ప్రదేశం కారణాలుగా వివక్షతకు తావులేదు. 1) కేవలం మతం, జాతి, కులం, లింగం, పుట్టిన ప్రదేశం లేక వాటిలో కొన్నింటి ప్రాతిపదికపై ఏ వ్యక్తినీ ప్రభుత్వం వివక్షతకు గురి చేయరాదు. 2) కేవలం, మతం, జాతి, కులం, లింగం పుట్టిన ప్రదేశం లేక వాటిలో కొన్నింటి ప్రాతిపదికపై పౌరులెవరికీ ఈ క్రింది హక్కులను నిరాకరించటం, నియంత్రించటం, అర్హత లేకుండా చేయడం గాని చేయరాదు. భారతదేశ పునర్నిర్మాణానికి భారత రాజ్యాంగమే గీటురాయి. మతతత్వవాదులు తప్పక ఓడిపోతారు. ఒక మతం భారతదేశాన్ని ఎప్పటికీ పరిపాలించలేదు. ఒక కులం భారతదేశాన్ని ఎప్పటికీ పరిపాలించలేదు. భారతదేశం అంతర్గతంగా తీవ్రమైన సామాజిక, సాంస్కృతిక, సాంకేతిక విద్యాపరమైన మార్పుకు గురవుతూ వస్తుంది. దళిత బహుజన మైనార్టీలు లౌకికవాదులు ఏకమై సమ సమాజ నిర్మాణానికి పోరాడాల్సిన యుగమిది. ఈ యుగం అంబేద్కర్, పూలేలది. కులగణనే కాదు కుల సంపద గణన కూడా జరగాల్సిందే. భారతదేశంలో ప్రజలందరు సమానంగా బ్రతికే రోజు కోసం పోరాడాల్సిందే. అదే అంబేద్కర్, పూలే మార్గం.

**డాక్టర్. కత్తి పద్మారావు**
**దళిత ఉద్యమ నేత**
**9849741695**

# ఎన్నికలు ఎప్పుడొచ్చినా టీడీపీదే గెలుపు

**చంద్రబాబు,పవన్ కల్యాణ్ కలయికతో వైసీపీలో వణుకు**
**నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ**
**ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జనవరి 20 (ప్రజాపాలన ప్రతినిధి): ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టీడీపీ విజయం తథ్యమని,దీనిని ఎవరూ ఆపలేరని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు స్పష్టం చేశారు.గురువారం సాయంత్రం నరసరావుపేట మండలం ఉప్పలపాడు గ్రామంలో నిర్వహించిన "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్ర ప్రజలంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు.చంద్రబాబు,పవన్ కల్యాణ్ కలయికతో వైసీపీ నాయకులకు బీపీలు పెరిగిపోతున్నాయన్నారు. పవన్ కల్యాణ్, చంద్రబాబు నాయుడు చాలా స్పష్టతతో ఉన్నారని,ఈ కలయికను ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేశారు.ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టీడీపీ భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమన్నారు.తెలుగుదేశం పార్టీ తెచ్చిన సంస్కరణలు,సాధించి ఘనత నేటి యువతకు తెలియజెప్పేందుకే యువనేత నారా లోకేశ్ 'యువగళం' పేరిట పాదయాత్ర చేపట్టనున్నారన్నారు.ప్రతిపక్షాల పర్యటనలను అడ్డుకునేందుకు బ్రిటిష్ నాటి జీవో తేవడం వైసీపీ పాలకులను తగదన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు యాన్నం శివ రెడ్డి,కుంచాల అంకలు,తన్నీరు నాగేశ్వరరావు,మహిపతి శ్రీనివాస్ రావు,దూళిపాళ్ల పెద్ద బోడయ్యా,కందుకూరి బెంజ్ మెన్,కాసా ఆంజనేయులు,బండారుపల్లి విశ్వేశ్వరరావు,ముక్కన ఆంజనేయులు,కడియాల తాండవ కృష్ణా,దండా శివరామ కృష్ణ,యంపరాల ఖాసీం టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి.: భర్త నిరాధారణకు గురై అనాధగా మిగిలిన ఏలేశ్వరం కు చెందిన, గత ఆరు నెలలుగా జగ్గంపేట గోపాల్ నగర్ లో నివాసం ఉంటున్న హెచ్ఐవి పేషెంట్ గురించి తెలుసుకొని ఈరోజు జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో జాయిన్ చేసి దగ్గరుండి వైద్యం చేయించి, వైదులతో ఆమె ఆరోగ్యం గురుంచి చర్చించి, పరిస్థితి బాగుండకపోవడంతో మెరుగైన వైద్యం నిమిత్తం ఆయన అనుచరులు నీలపల్లి అప్పారావు,ఒమ్మి నాగేంద్ర ప్రసాద్, చెరుకూరి రాజ్ కుమార్ లను పంపించి కాకినాడ ప్రభుత్వ హాస్పిటల్ నందు జాయిన్ చేయించారు, ఆమె భర్త రాజవొమ్మంగి ప్రాంతంలో ఉన్నారన్న సమాచారంతో తన గురుంచి సమాచారం సేకరించే ప్రయత్నం చేస్తున్నారు, ఆమె ఆధార్ కార్డ్ ఆధారంగా ఏలేశ్వరంలోని ఆమె వాలంటీర్ ని గుర్తించి ఆమె సమాచారం సేకరించి ఆమె బంధువులు ఎవరైనా ఉన్నారేమో అని వాకబు చేయడం చేస్తున్నారు. సామర్లకోట శాస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి శైలజ తో ఆయన మాట్లాడి, ఆమె ద్వారా ఏలేశ్వరం లోని శాస్ కార్యకర్త పార్వతి తో కూడా మాట్లాడి ఆమె వివరాలు తెలుసుకోవడం జరిగింది.

## చందర్లపాడు రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ జనవరి 20 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణంలోని గాంధీ సెంటర్ నుంచి చందాపురం బైపాస్ వ రకు రోడ్డు విస్తరణ పనులకు స్థానిక ఎమ్మెల్యే మొం డితోక జగన్మోహన్రావు శ్రీకారం చుట్టారు సి ఎస్ ఆర్ నిధులు రూ.కోటి అంచనా వ్యయంతో ఈ పనులు జ రుగుతున్నాయి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డు తూసీఎం రోడ్డు తరహాలోనే "నందిగామలో అన్ని ప్ర ధాన రహదారులను విస్తరించి, అభివృద్ధి చేస్తామన్నా రుముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సహకా రంతో నందిగామ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, నగర పంచాయతీ కమిషనర్ డా క్టర్ జయరాం,ఏఈ ఫణి శ్రీనివాస్, వైస్ చైర్మన్ లు మా డుగుల నాగరత్నం, ఓర్సు లక్ష్మి, కౌన్సిల్ సభ్యులు సాంబయ్య, కిరణ్, , కోమటి రవికుమార్, నరేంద్ర, సా రధి, బండారు శేషు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# గ్రామ అభివృద్ధిని అడ్డుకోవడం సబబు కాదు: ముప్వా నవ్వ కృష్ణ ప్రసాద్ ఆవేదన



జి.కొండూరు:జనవరి 20: (ప్రజాపాలన ప్రతి నిధి): జి.కొండూరు మండల పరిధిలోని వెల్లటూరు గ్రామపంచాయతీ పరిధిలోని మధ్య మాలపల్లి సమీపాన ఉన్న బందిచెరువు సప్లై ఛానల్ పూడిక మట్టితోను,చెట్లతోనూ పేరుకుపోయి ఉండటంతో సప్లై ఛానల్ ద్వారా బంధి చెరువులోకి, నీటిపారుదల అయ్యేటందుకు కాల్వలో పేరుకు పోయిన మట్టిని తొలగించేటందుకు గ్రామానికి చెందిన ఎలిసల చిన్నప్ప గ్రామ రైతులతో,వార్డు మెంబర్లతో కలిసి ప్రొక్లైన్ ద్వారా మట్టి పనులు చేస్తుండగా,ఇదే గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ కుమారుడు మరియు కొంతమంది,ప్రొక్లైన్ మట్టి పనులకు అడ్డు తగిలి,శుక్రవారం పనులను నిలిపివేయడం జరిగింది. ఈ తరణంలో పలువురు రైతులు మాజీ సర్పంచ్ ముప్వా నవ్వ కృష్ణ ప్రసాదుకు మొరపెట్టుకొనగా, మాజీ సర్పంచ్ ముప్వా నవ్వ కృష్ణ ప్రసాద్ అలాగే పలువురు రైతులతో కలిసి సప్లై ఛానల్ వద్దకు వెళ్లి పరిశీలించారు. ఆ సమయంలో ప్రస్తుత సర్పంచ్ కుమారుడు,మరికొంతమందితో ఆ ప్రదేశానికి వచ్చి ఎవర్ని అడిగి పనులు చేస్తున్నారని,మీ ఇష్టారాజ్యంగా సప్లై ఛానల్ తవ్వుతున్నారన్నారు.గతంలో కాల్వ తెగి ఇంటి నివాసాల్లోకి నీరు వచ్చినప్పుడు ఆనాడు కనిపించని నాయకులు-ఈనాడు ఎందుకు వచ్చారంటూ ఇరు వర్గాలు వాదన-ప్రతి వాదనకు దిగడంతో,ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ముప్వా నవ్వ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, ఎవరు పోట్లాడుకోవద్దంటూ,ప్రశాంతంగా ఉండండి, సమస్యను శాంతి యుతంగా పరిష్కరించు కుందాం!మంటూ ఇరువర్గాలకు నచ్చచెప్పారు. ఈ సందర్భంగానే ఆయన మాట్లాడుతూ సప్లై ఛానల్ ద్వారా బంధి చెరువులోకి నీరు సక్రమంగా పారుదల అయితే రైతుల పంట సాగుకు ఎంతో ఉపయోగపడుతుందని,అలాగే పశువులు త్రాగేటందుకు నీరు చెరువులో నిల్వ ఉంటుందని,అలాగే గ్రామంలో 400 ఇల్లు జగనన్న ఇంటి నిర్మాణాలు జరుగుతున్న తరుణంలో,సప్లై ఛానల్ మట్టి ఇళ్ళ నిర్మాణాలకు ఎంతో ఉపయోగపడుతుందని, దయచేసి గ్రామ అభివృద్ధి పనులకు ఎవరు ఆటంక పరచవద్దని అయన సూచించారు. ఈ సందర్భంగా పలువురు వార్డు మెంబర్లు,చింతపల్లి రవి,ఎలిసల చిన్నప్ప,చెరువు చైర్మన్ దామర్ల సాంబయ్య,తదితరులు మాట్లాడుతూ,సప్లై ఛానల్ కాల్వపనులతో గ్రామపంచాయతీకి ఎలాంటి సంబంధం లేదని,కాల్వ తీయటానికి జి.కొండూరు మండల ఎంపీడీవో ఉన్నతాధికారులు అనుమతులు ఇచ్చారని, ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఏసుబాబు,మందా జాకోబు,గ్రామ సచివాలయ ఫస్టు కన్వీనర్ మోదుగుల కరుణాకర్,మందా నోవ్వా, సంజీవరావు,కత్తి శివమణి, చింతపల్లి సత్యనారాయణ,నల్లరాజు నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ పోలీస్ స్టేషన్లో ఉన్న పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలి: రేంజ్ ఐజి త్రివిక్రమ్‌వర్మ



పల్నాడు జిల్లా . నరసరావుపేట. జనవరి 20 (ప్రజాపాలన ప్రతినిధి. ): పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ అధ్యక్షతన కోటప్పకొండపై గల సమావేశ మందిరంలో నిర్వహించిన నేర సమీక్షా సమావేశానికి హాజరైన గుంటూరు రేంజ్ ఐజీ డా. త్రివిక్రమ వర్మ ఐపీఎస్ . ఈ సందర్భంగా రేంజ్ ఐజి త్రివిక్రమ వర్మ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న వివిధ కేసుల దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయండని, రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు పటిష్ట ప్రణాళికలను రూపొందించండని అన్నారు. దొంగతనాలు అరికట్టడానికి ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మర గస్తీ నిర్వహించాలని , పాత నేరస్తులు,జైలు నుండి రిలీజైన నేరస్తులు,చెడు నడతకలిగిన వారి కదలికలపై దృష్టి సారించలని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యల పరిష్కారానికి విజిబుల్ మరియు ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహించండి అని తెలిపారు. ఈ సమావేశంలో ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో పెండింగులో ఉన్న కేసుల పురోగతిని,వాటికి గల కారణాలను అరాతీసి,త్వరితగతిన సదరు కేసుల దర్యాప్తు పూర్తి చేయాలని గౌరవ ఐజీ ఆదేశించారు. ప్రతి గ్రామంలో క్షేత్ర స్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ,శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలుగకుండా చూడాలని తెలిపారు. పోక్సో కేసులు, ఎస్సి, ఎస్టీ కేసులు,మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించిన కేసుల దర్యాప్తుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని,ప్రమాదాల నివారణకు కొరకు ఆయా ప్రాంతాల్లో వేగనియంత్రికలు,ప్రమాద హెచ్చరిక చిహ్నాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గస్తీ ముమ్మరం చేసి,దొంగతనాలు నివారణకు కృషి చేయాలని తెలిపారు.ముఖ్యంగా జైలు నుండి విడుదలైన ముద్దాల కదలికలపై నిరంతర నిఘా పెట్టాలని సూచించారు. తదనంతరం వచ్చే ఫిబ్రవరి నెల 18వ తేదీన కోటప్పకొండలో జరగనున్న మహాశివరాత్రి తిరుణాళ్ల సందర్భంగా చేపట్టవలసిన బందోబస్తు,ట్రాఫిక్ నిర్వహణ ఏర్పాట్ల గురించి సమీక్ష నిర్వహించారు. ఛాయా చిత్రాల ప్రదర్శన ద్వారా కోటప్పకొండ తిరుణాళ్ల జరిగే ప్రాంతాలను,కొండకు వచ్చే మార్గాలను,వాహనాలు నిలుపు పార్కింగ్ స్థలాలను మరియు ఆయా గ్రామాల నుండి వచ్చు ప్రభలు నిలుపు స్థలాలను పరిశీలించారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చేపట్టవలసిన చర్యల గురించి,ఎటుకంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తీసుకోవలసిన ముందస్తు చర్యల గురించి పోలీస్ అధికారులతో చర్చించారు. తిరుణాళ్లకు ఆయా గ్రామాల నుండి వచ్చే ప్రభల వివరాలు సేకరించాలని,శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితులు తలెత్తకుండా చూడాలని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో జరిగే తిరుణాళ్ల కావున భక్తులు పెద్దఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి పోలీస్ అధికారి సమన్వయం కలిగి సమిష్టిగా కృషి చేసి,భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ లు జ్ఞాపికను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు %+%.బిందుమాధవ్ ఐపీఎస్ ,రామచంద్రరాజు ,డిఎస్పీలు, సీఐలు మరియు ఎస్సైలు పాల్గొన్నారు.

# రిఫ్లెక్టర్ ద్వారా యాబై శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గించవచ్చు

**ఆర్. రాజా నాయక్ పల్నాడు జిల్లా ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్**




పల్నాడు జిల్లా. నరసరావుపేట. జనవరి 20 (ప్రజాపాలన ప్రతినిధి): జాతీయ రహదారిపై భద్రతా వారోత్సవాలు పురస్కరించుకుని స్థానిక రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా మోటారు సైకిల్ కి వెనుకా, ముందు భాగంలో "రిఫ్లెక్టర్ రేడియం స్టిక్కర్"ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా రహదారి భద్రతా కమిటీ కన్వీనర్ (ఆర్%ఁ%బి విభాగం ద్వారానే)ఆర్. రాజా నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో యన్. జి. ఓ ల భాగస్వామ్యం తో రోడ్డు ప్రమాదాల నివారణకు విస్తృతంగా ప్రచారం చేస్తాము అని, ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వారే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు గురై మరణించారు అని, దీని నివారణకు "రిఫ్లెక్టర్ రేడియం స్టిక్కర్"ప్రతి ఒక్క వాహనదారులు వాడాలి అని ఈ కార్యక్రమంలో నన్ను భాగస్వామ్యం చేసిన రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ అధ్యక్షులు ఆర్. కె. దుర్గ పద్మజ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పద్మజ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారణకు "రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్"అవసరం అని దీనికోసమే యన్. జి. ఓ లని భాగస్వామ్యం చేయాలి అని మన పల్నాడు జిల్లా కలెక్టర్ మరియూ చైర్మన్ పల్నాడు జిల్లా రహదారి భద్రతా కమిటీ యల్. శివశంకర్ ఐ. ఎ. యస్ గారి సూచనలమేరకే మా యన్. జి. ఓ సంవత్సర కాలం లో ఒక్క వారం రోజుల కె పరిమితము కాకుండా నిరంతరం ప్రజల్లో, వాహనదారులకు రోడ్డు సేఫ్టీ పై అవగాహన కలిపిస్తాము అని పేర్కొన్నారు. ముందుగా ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయంలో రహదారి భద్రతా కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యన్. జి. ఓ సభ్యులు కోటేశ్వరరావు బంగారయ్య, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 26 నుంచి ప్లాస్టిక్ కవర్లు బ్యానర్లు నిషేధం అతిక్రమిస్తే కఠిన చర్యలు: కమిషనర్ జయరాం



నందిగామ జనవరి 21 ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ప్లాస్టిక్ పై నెలరోజుల క్రితమే నిషేధ విధిం చిన నేపథ్యంలో ఈనెల 26 నుంచి పూర్తి నిషేధం అ మల్లోకి వస్తుండగా 26 తర్వాత ఎక్కడైనా పట్టణంలో ప్లాస్టిక్ కవర్లు సంచులు బ్యానర్లు ఏ రూపంలో అయి నా అమ్మినా వాడినా వారి పట్ల కఠిన చర్యలు తీసు కుం టామని నగర పంచాయతీ కమిషనర్ జయరాం ఒక ప్రకటనలో తెలిపారుమైక్ ద్వారా ప్రజలకు, వ్యా పారస్తులకు సమాచారం అందిస్తున్నామని, తనిఖీల కోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశామని, ఈ నె ల 26 తర్వాత ఎవరైనా ప్లాస్టిక్ ను వినియోగించినా, అమ్మినా, జరిమానాలతో పాటు వ్యాపారస్తుల లైసె న్స్ రద్దు చేస్తామని హెచ్చరించారించారుపర్యావరణ కాలుష్యాన్ని నివారించడానికి, ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సంద ర్భంగా కమీషనర్ జయరామ్ ప్రజలను, వ్యాపార స్తు లను కోరారు.

# మల్లెల అశోక్ ను సన్మానించిన టౌన్ మహిళా సమైక్య అధ్యక్షురాలు సయ్యద్ ఫాతిమా



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జనవరి 20. (ప్రజా పాలన ప్రతినిధి): నరసారరావు పేట శాసనసభ్యులు గౌరవనీయులు మాన్యశ్రీ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో పల్నాడు జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ మానిటరింగ్ మెంబర్గా ఎన్నికైనటువంటి . మల్లెల అశోక్ న్యాయవాది కి మహిళా సమైక్య అధ్యక్షురాలు టూ టౌన్ మహిళా సమైక్య అధ్యక్షురాలు శ్రీమతి. సయ్యద్ ఫాతిమా,పెద్ద కాజా ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘ నాయకురాళు కొత్తపల్లి పూర్ణమ్మ , సుజాత,షకీలా, మరియు గోపిరెడ్డి యువసేన అధ్యక్షులుపంగులూరి విజయ్ కుమార్,దామవరపు రాఘవులు బీసీ సంఘాల,జాతీయ ఐక్యవేదిక అధ్యక్షుడు పొనుగుపాటి. పూర్ణచంద్రరావు పాల్గొని మల్లెల. అశోక్ ని అభినందించారు.

# రోడ్డు ప్రమాదాలపై డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలి ...






జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి.రోడ్డు ప్రమాదాల పట్ల ఆటో డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ సూర్య అప్పారావు సూచించారు. స్థానిక సర్కిల్ కార్యాలయం ఆవరణలో ఎస్సై రఘునాథరావు ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రయాణికులను చేరవేయడంలో ప్రస్తుత కాలంలో ఆటోలు కీలకపాత్ర వహిస్తున్నాయని కానీ డ్రైవర్లు వారిని గమ్యస్థానాలకు చేర్చడంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్క డ్రైవర్ లైసెన్స్ కలిగి ఉండాలని , వాహనాలకు ఇన్సూరెన్స్ సౌకర్యం ఉండాలన్నారు. మద్యం తాగుతూ ఏ ఒక్కరూ వాహనం నడపద్దని అది డ్రైవర్లకు, ప్రయాణికులకు శ్రేయస్కరం కాదన్నారు. అదేవిధంగా ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని నడపడం, అతి వేగంగా నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. డ్రైవర్లు జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలు జరగకుండా కాపాడవచ్చునని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల పరిధిలోని గోకవరంరోడ్డు, ఏలేశ్వరం, కాట్రావులపల్లి , రింగ్ రోడ్డు పరిధిలోని డ్రైవర్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్స్‌కు సంక్షేమ బోర్డు




కాకినాడ ప్రజాపాలన ప్రతినిధి: జనవరి 20బీ రాష్ట్ర ప్రభుత్వం రవాణా వాహనాలపై భారీగా పెంచిన రోడ్ ట్యాక్స్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఉదయం కాకినాడ రవాణా శాఖ కార్యాలయం వద్ద ఆలిండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు దువ్వ శేషబాబ్జీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం చాలా అన్యాయం గా ఉందన్నారు. ఇప్పటికే స్పేర్ పార్ట్ ల ధరలు పెరిగాయని, దానికి తోడు పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుతూనే ఉన్నాయన్నారు. భారాలతో జీవనం సాగిస్తున్న ట్రాన్స్ పోర్ట్ వాహనదారులపై మరిన్ని భారాలు మోపడం తగదని, వెంటనే ప్రభుత్వ నిర్ణయం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. టాటా మ్యాజిక్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు వాలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పటికే పెరిగిన చలానాలు, ఇన్సూరెన్స్, ప్రైవేటు ఫైనాన్స్ లను తట్టుకోలేక కుటుంబ జీవనానికి చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. కరోనా సమయంలో ప్రకటించిన మారటోరియం కూడా తమకు ఉపయోగపడలేదని తెలిపారు. ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్ లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు. శ్రీ లక్ష్మీ గణపతి ట్యాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు మరుకుర్తి నాగబాబు మాట్లాడుతూ ప్రభుత్వం మీద ఆధారపడకుండా అప్పులు చేసి ప్రభుత్వానికి ఆదాయం సమకూరుస్తూ జీవనం సాగిస్తున్న తమపై ఇంత దారుణంగా భారాలు వేయడం తగదన్నారు. గతంలో 1500 నుండి 2000 గా ఉన్న గ్రీన్ ట్యాక్స్ 8 నుండి 10 వేల వరకు వసూలు చేస్తున్నారని , ఆ సొమ్ము ఏమిచేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని, దీనివల్ల వాహనాలు తరచూ రిపేర్లకు గురవుతున్నాయని తెలిపారు. అనంతరం రవాణా శాఖ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జగన్నాధరాజు కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టాటా మ్యాజిక్ యూనియన్ నాయకులు వాలిశెట్టి శ్రీనివాస్, భాషా, మూర్తి, వీరు, శేఖర్, ప్రసాద్, తాతాజీ, కామరాజు, సత్యనారాయణ, నగేష్, నాగేశ్వరరావు, రాజేష్, శ్రీనివాస్ లతో పాటు సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు, జిల్లా కోశాధికారి మలక వెంకట రమణ, నాయకులు మేడిశెట్టి వెంకట రమణలు పాల్గొన్నారు. నగర పాలక సంస్థ క్లాప్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు ఎం. శివశంకర్, టి. గంగాధర్ లు సంఘీభావం తెలిపారు....

## చిల్లకల్లు ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన దుర్గాప్రసాద్ ఉదయభానుతో మర్యాదగాపూర్వక భేటీ



జగ్గయ్యపేట జనవరి 20 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణం స్వగృహంలో చిల్లకల్లు ఎస్ఐ గా బాధ్యతలు స్వీ కరించిన దుర్గా ప్రసాద్ శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభానుని వారి తనయులు నియోజక వర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు శ్రీ సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబుని మర్యాద పూ ర్వకంగా కలవడం జరిగింది. ఈ కలయిక కలయిక లో భాగంగా ఉదయభానుకి పుష్పగుచ్చం అందజేసి అభి నందనలు తెలిపారు

## పరీక్ష పే చర్చా కార్యక్రమం చేపట్టిన తొర్లికొండ సీతా రామయ్య



నందిగామజనవరి20ప్రజా పాలన ప్రతినిధిదేశ వ్యా ప్తంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ రాజకీయాలకు అతీతంగాపరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు నూ కాంక్షించి రూపొందించిన కార్యక్రమం. పరీక్ష పే చర్చపట్టణంలో జడ్పీ.హెచ్ నందు విద్యార్థిని విద్యార్థులకు 8.9.10. తరగతుల వారికి పరీక్ష పే చ ర్చ ఎగ్జామ్ నునందిగామ భారతీయ జనతా పార్టీ అ ధ్యక్షుడు తొర్లకొండ సీతారామయ్య ఆధ్వర్యంలోని ర్వహించారుఈ కార్యక్రమ విన్నర్స్ కు బహుమతులు అంద చేయడం జరుగుతుందని. మరియు ఈనెల 27వ తేదీన ప్రతి నియోజకవర్గంలో ఒక స్కూలుతో ప్రధానమంత్రి లైవ్ మాట్లాడడం జరుగుతుందని తెలి పారుఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బోనం రామి రెడ్డి నందిగామ మండల అధ్యక్షుడు గంటా వెంకట్రా వు చందర్లపాడు మండల అధ్యక్షుడు గుప్తా బాల కృ ష్ణ కంచికచర్ల మండల అధ్యక్షుడు పరిటాల శ్రీనివాస్ చిట్టెం వెంకట్ నారాయణ తులసి కృష్ణ ఎర్ర గొర్ల ల క్ష్మణ్ చిరుమామిళ్ల శ్రీనివాస్ ఆంజనేయులు కట్కూరి సుందర్రావు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## చిలకల్లు ఎస్ఐగా దుర్గాప్రసాద్ బాధ్యతలు స్వీకరణ



జగ్గయ్యపేట జనవరి 20 ప్రజా పాలన ప్రతినిధి: మండలం చిల్లకల్లు ఎస్సై కందుల దుర్గాప్రసాద్ బాధ్యత లు స్వీకరించారు. ప్రస్తుతం ఎస్సైగా పనిచేస్తున్న సి హెచ్. చినబాబు ఏలూరు డివిజన్ కు రిపోర్ట్ చేయగా కృష్ణాజిల్లా కూచిపూడి ఎస్సైగా పనిచేస్తున్న దుర్గా ప్ర సాద్ చిల్లకల్లు ఎన్ఐగా నియమిస్తూ విజయవాడ సి టీ పోలీస్ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సం దర్భంగా బాధ్యతలు స్వీకరించిన ఆయన మాట్లాడు తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటానన్నారు.

## సమాజంలో ప్రతి ఒక్కరూ రహదారి భద్రతను పాటించాల్సిన అవసరం ఉంది: డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ పరందామ రెడ్డి




పల్నాడు జిల్లా. నరసరావుపేట. జనవరి 20 (ప్రజా పాలన ప్రతినిధి): సమాజంలో ప్రతి ఒక్కరు రహదారి భద్రతను పాటించవలసిన అవసరం ఉందని డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ పరందామ రెడ్డి అన్నారు. పల్నాడు జిల్లాలో, 34 వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలలో భాగంగా శుక్రవారం స్థానిక తిరుమల ఇంజనీరింగ్ కాలేజ్ లో విద్యార్థులకు మరియు స్కూల్ బస్ డ్రైవర్లకు రహదరి భద్రత పై అవగహన సదస్సు జరిగింది. డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ టి. కె. పరందామ రెడ్డి అధ్యక్షన జరిగిన ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ రహదారి భద్రతను పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ట్రాఫిక్ రోజు రోజుకు పెరిగిపోతుందని, ఇలాంటి పరిస్థితుల్లో రోడ్ రూల్స్ పాటిస్తే తప్ప సురక్షిత ప్రయాణం సాధ్యం కాదని ఆయన తెలిపారు. యువత ఎక్కువగా ఆక్సిడెంట్స్ కి గురి అవుతున్నారని, రోడ్ రూల్స్ పాటించకపోవడమే దీనికి కారణమని అన్నారు. స్కూల్ బస్ డ్రైవర్స్ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, మద్యానికి బానిస కవద్దని కోరారు. 2 వీలర్ నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, 4 వీలర్ నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చెయ్యడం అత్యంత ప్రమాదకరమని ఆయన విద్యార్థులకు వివరించారు. %వీఎ×%, సత్యనారాయణ ప్రసాద్ ఆక్సిడెంట్స్ జరగడానికి గల పలు కారణాలను విద్యార్థులకు మరియు డ్రైవర్స్ కి వివరించారు. వీడియో ప్రదర్శన ద్వారా మోటార్ వాహన చట్టం లోని రూల్స్ మరియు రెగ్యులేషన్స్ ని విధ్యార్థులకు వివారించారు. తిరుమల కాలేజ్ ప్రొఫెసర్ రామ రావు మాట్లాడుతూ తమ కాలేజ్ కి విద్యార్థులను 2 వీలర్స్ పై రావడానికి అనుమతించట్లేదని తెలిపారు. ఇంకా ఈ సదస్సు లో అసిస్టంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రావ్య మరియు అధిక సంఖ్య లో విద్యార్థులతో పాటు డ్రైవర్స్ పాల్గొన్నారు.

## వై.ఎన్ లో వ్యక్తిత్వ వికాసశిక్షణ కార్యక్రమం



నరసాపురం, జనవరి 20 (ప్రజాపాలన ప్రతినిధి) :స్థానిక వై ఎన్ కళాశాల ఐ.క్యూ.ఎ.సి, హెచ్.ఆర్.డి సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం డిగ్రీ మరియు పీజీ విధ్యార్థులకు వ్యక్తిత్వ వికాసశిక్షణ మరియు స్టేజ్ హిప్నోటిజం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్ట్, హిప్నోథెరపిస్ట్ డాక్టర్.హిప్నో పద్మా కమలాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విధ్యార్థిని, విధ్యార్థులు వివిధ సంధర్భాలలో ముఖ్యంగా పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడికిలోనై పరీక్షలను సరిగా వ్రాయలేక కుంగుబాటుకు గురవుతారని అలాంటి సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. చదివినవి మర్చిపోకుండా బి.ఎం.ఎన్ అనగా బిగినింగ్, మిడిల్, ఎండింగ్ విధానాన్ని అనుసరించాలని సూచించారు. ఏకాగ్రతను, మేధో సంపత్తిని మరియు శారీరక ధృడత్వం పెంచుకోవడంలో విద్యార్థులకు తగు సూచనలు, సలహాలను అందించారు. క్షమాగుణం అనేది ప్రతీ ఒక్కరూ అలవరచుకోవాలని తద్వారా మానసిక ప్రశాంతత, మంచి గుణం ఏర్పడుతుందని పుస్తక పఠనంతో పాటు సమాజంలో జరిగే సాధారణ విషయాలను చూడడం, గ్రహించడం వల్ల అవగాహన శక్తి, ఆలోచనా విధానంలో మార్పు వస్తుందని తెలిపారు. ఆడవారు మానసిక ధృడత్వాన్ని కలిగి ఉంటే మగవారు శారీరక ధృడత్వాన్ని కలిగి ఉంటారని జ్ఞాపక శక్తిని పెంచుకోవడంలో హిప్నాటిజం ప్రక్రియ ఎంతగానో ఉపయోగపడుతుందని పోటీ పరీక్షలకు హాజరయ్యే విధ్యార్థులకు కావలసిన చిట్కాలను తెలిపారు..మరొక సైకాలజిస్ట్ డా. పి.రమేష్ కుమార్ మాట్లాడుతూ విధ్యార్థులు మంచి మార్కులు, ర్యాంకులను సంపాదించడమెలా? మంచి ఉధ్యోగభవిష్యత్తుకై చేయవలసిన కొన్ని పనులను, సలహాలను, సూచనలను అందించారు. కళాశాల కార్యదర్శి డా. చినమిల్లి సత్యనారాయణ రావు మాట్లాడుతూ పద్మా కమలాకర్ తొలి మహిళా హిప్నాటిస్ట్ గా మాజీ రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ చేతుల మీదుగా అవార్డ్ పొందారని ఎంతో మందికి హిప్నటైజ్ ద్వారా వైద్యం అందించారని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా. సి హెచ్ కనకారావు అధ్యక్షత వహించగా వైస్ ప్రిన్సిపల్ బి.వెంకటరత్నం, పీజీ డైరెక్టర్ డా. నిమ్మల చింతారావు, కళాశాల డీన్ డా. గంధం శ్రీరామకృష్ణ, ఎం.బి.ఎ హెడ్ డా. ఆర్. పార్ధసారధి, హెచ్.ఆర్.డి డైరెక్టర్ డా. చినమిల్లి శ్రీనివాస్, అధ్యాపక, అధ్యపకేతర, విద్యార్ధిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెరుగైన పాలన సమర్థవంతమైన నాయకత్వమే అర్పిసి ధ్యేయం



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గం నుండి రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్(సెక్యులర్) పార్టి కో-ఆర్డినేటర్ గా మీర్జ నాసర్ హుస్సేన్ నియమితులైయ్యారు. ఈ మేరకు ఆర్పిసి పార్టి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ నుండి అధికారికంగా ఉత్తర్వులు అందినట్లు మీర్జ నాసర్ హుస్సేన్ తెలిపారు.ధైర్యానికి ప్రతిరూపం, నమ్మకానికి ఆశాజ్యోతి సమర్థుడు, నిరంతర ప్రజా ఉద్యమ ధీరుడు మేడా ఆశయ సాధన సమాజానికి ఎంతో అవసరం వుందని , కుల, మత రహితుడు , గొప్ప మానవతా వాది, మానవ హక్కుల రక్షకుడు,విద్యావేత్త మేడా శ్రీనివాస్ సేవలకు, ధీరోదాత్తానికి ఆకర్షితుడునై అందుకు మెచ్చి ఆ పార్టి లో చేరినట్లు ఆయన పేర్కొన్నారు.మెరుగైన పాలన, భద్రత గల సమాజ నిర్మాణం, అభివృద్ధి, సంక్షేమం, ప్రత్యేక హెూదా, విభజన హామీలు అమలు, మెరుగైన ఉద్యోగ ఉపాధి మార్గాలు,చట్ట భద్రత, మానవ హక్కులకు శాశ్వత రక్షణ మేడ శ్రీనివాస్ తోనే సాధ్యం అని, రామచంద్రపురం నియోజకవర్గంను ఉపాధి అవకాశాల మార్గంగా అభివృద్ధి సాధించటానికి, ఆంధ్రప్రదేశ్ ను సంపన్న రాష్ట్రంగా తీర్చి దిద్దటానికి అత్యంత అవసరం అని ,మేడా నాయకత్వం, ఆశయ సాధనకై ఆయన మార్గంలో ప్రజలు భాగస్వాములవ్వాలని మీర్జ నాసర్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ కు రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పాలనతోనే మంచి రోజులు వస్తాయని, పార్టి అభివృద్ధి కి అవిశ్రాంతంగా శ్రమిస్తానని మీర్జ నాసర్ తెలిపారు.

## పేపర్ మిల్లు యాజమాన్యాన్ని బ్లాక్ మెయిల్ చేస్తున్న అధికార వైసిపి నాయకులు



రాజమహేంద్రవరం: ప్రజా పాలన ప్రతినిధి:అధికార పార్టీ నాయకులు ఆంధ్రప్రదేశ్ పేపర్ మిల్లు యాజమాన్యాన్ని బ్లాక్ మెయిల్ చేసి దోచుకోవడానికి వర్గాలవారీగా కుట్రలు చేస్తున్నారని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ అధికార వైసిపి పార్టీలో ఒక వర్గం పేపర్ మిల్ కాలుష్యానికి ఉద్యమం మరో వర్గం ఉద్యోగాల కోసం ఉద్యమించడం యాజమాన్యాన్ని బ్లాక్ మెలింగ్ చేస్తుందని ఆయన ఆరోపించారు. అధికార పార్టీ ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరించాల్సింది ఉండగా అందుకు విరుద్ధంగా ఉద్యమించడం వెనక బ్లాక్మెయిలింగ్ చేసి దోచుకోవడానికి కుట్ర చేశారని ఈ సంగతిని నగర ప్రజలు ప్రజాసంఘాలు గమనిస్తున్నాయని అన్నారు.

## ఏపీ పోలీస్ కానిస్టేబుల్ ప్రాథమిక రాత పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు: ఐజి త్రివిక్రమ వర్మ.




పల్నాడు జిల్లా .నరసరావుపేట. జనవరి 20 (ప్రజా పాలన ప్రతినిధి): ఈ నెల 22 వ తేదీన (ఆదివారం)నాడు రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న ఏపీ పోలీసు కానిస్టేబుల్ ప్రాథమిక రాత పరీక్ష. శుక్రవారం పల్నాడు జిల్లాలో రాత పరీక్షకు హాజరయ్యే లిఅభ్యర్థులు పాటించవలసిన నియమ,నిబంధనల గురించి మరియు పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ శాఖ తరపున చేస్తున్న భద్రత ఏర్పాట్ల గురించిలి జిల్లా పోలీస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో లివెల్లడించిన గుంటూరు రేంజ్ గౌరవ ఐజీ డా"శ్రీ.%జవీ%.త్రివిక్రమ వర్మ ఐపీఎస్ , పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఐజీ త్రివిక్రమ వర్మ మాట్లాడుతూ 22.01.2023 తేదీ ఆదివారం జిల్లా వ్యాప్తంగా 19 పరీక్షా కేంద్రాలలో 11,088 మంది అభ్యర్థులకు కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాత పరీక్ష నిర్వహించడం జరుగుతుందని,దీని కోసం పోలీస్ శాఖ తరపున పతిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 9 గంటల నుండి పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుంది. అభ్యర్థులు తప్పకుండా ఉదయం 10 గంటలలోపు పరీక్షా కేంద్రానికి రావాలని,మరలా మధ్యాహ్నం ఒంటి గంట తర్వాతే పరీక్షా కేంద్రం నుండి బయటకు వెళ్ళాలని తెలిపారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఏదైనా ఒరిజినల్ గుర్తింపు కార్డు లేదా ఆధార్ కార్డు,బ్లాక్ లేదా బ్లూ బాల్ పాయింట్ పెన్ తెచ్చుకోవాలి,ఇవి కాక మరే ఇతర వస్తువులను అనుమతించరు. స్మార్ట్ వాచీలు,సెల్ ఫోన్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల వంటివి పరీక్ష కేంద్రంలోకి ఎట్టి పరిస్థితిలోనూ అనుమతించబడవు.అభ్యర్థులతో పాటు ఇన్విజిలేటర్లు,పరీక్ష విధులు నిర్వర్తించే ఇతర సిబ్బంది నియామక బోర్డు వారి విధివిధానాలను తప్పక పాటించాలని సూచించారు.పరీక్షా కేంద్రాలో మాల్ ప్రాక్టీస్, కాఫీయింగ్,ఇతర అవతవకలకు తావులేకుండా ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి కేంద్రంలోకి పంపడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల వద్ద ఎక్కడా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా అవసరమైన మేరకు పోలీసు సిబ్బందిని నియమించి,పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లను చేస్తున్నాము. పరీక్ష కేంద్రాల వద్ద డీఎస్పీ స్థాయి అధికారి నేతృత్వంలో ఫ్లయింగ్ స్క్వాడ్లు పర్యవేక్షించనున్నాయన్నారు. ప్రతీ పరీక్షా కేంద్రం వద్ద పర్యవేక్షణ కొరకు ఎస్సై స్థాయి అధికారిని తప్పక నియమిస్తున్నామని,సీఐలు నిరంతరం పర్యవేక్షిస్తారని,1000మంది అభ్యర్థులు దాటిన పరీక్షా కేంద్రం వద్ద డీఎస్పీ స్థాయి అధికారి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తారని తెలిపారు. అభ్యర్థులు నిర్ణీత సమయంలోగా పరీక్షకు హాజరుకావాలని తెలుపుతూ,అందరూ మంచిగా పరీక్ష రాయాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యాలయంలో జిల్లా అదనపు(అడ్మిన్) ఎస్పీ బిందుమాధవ్ ఐపీఎస్ పాల్గొన్నారు.

## దర్గా ఉర్సు ఉత్సవాలలో ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ జనవరి 20 ప్రజాపాలన ప్రతినిధి పట్టణ శివారు చందాపురం బైపాస్ లో గల హజరత్ సయ్యు ద్ బాలే మస్తాన్ షావలీ దర్గా ఉరుసు ఉత్సవాల్లో శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా ఎంతో వైభవంగా నిర్వహిస్తున్న బాలే మస్తాన్ షావలీ దర్గా ఉర్సు ఉత్సవాలలో పాల్గొనడం ఆనందంగా ఉందని, కులమతాలకు అతీతంగా పరిసర ప్రాంతాల భక్తులు ఎంతో నమ్మకంతో బాలే మస్తాన్ షావలీ దర్గాను కొ లుస్తారని తెలిపారు, దర్గా అభివృద్ధికి తన వంతు కృ షి చేస్తానన్నారుఈ కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్య క్షులు పితాన్ మేస్త్రి, కో ఆప్షన్ సభ్యులు జాఫర్,నాయకులు చిరుమామిళ్ల చిన్ని తదితరులు పాల్గొన్నా రు

## జాతీయత నీవెక్కడ?




మచిలీపట్నం టౌన్. జనవరి 20 ప్రజాపాలన : జాతీయత నీవెక్కడ? ప్రజలకు జాతీయ నాయకుల గురించి అవగాహన కల్పించే ఉద్దేశంతో నాలుగు రోడ్ల సెంటర్లో జాతీయ నాయకుల విగ్రహాలు పెట్టడం పరిపాటి. కానీ నేడు ఆ విగ్రహాల చుట్టూ పెట్టిన ఫ్లెక్సీలవల్ల ప్రజలకు వారి గురించి తెలియక పోగా ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంది. అక్కడ ఎటువంటి ఫ్లెక్సీలు పెట్టరాదు అని రాసి ఉన్నప్పటికి ఫ్లెక్సీలు పెట్టడం, కార్పొరేషన్ వారు వాటిని తొలగించకుండా వదిలేయడం చూస్తుంటే విస్మయం కలగక మానదు. యూటర్న్ ఉన్నచోట డివైడర్ ఇరువైపులా 50 అడుగుల మేర ఎటువంటి మొక్కలు లేకుండా ఖాళీగా ఉంటే యాక్సిడెంట్లు జరగవు. కానీ డివైడర్లు పూర్తిగా మొక్కలతో ఉంచటం పట్ల కార్పొరేషన్ సిబ్బంది నిర్లక్ష్యం స్పష్టంగా ప్రస్ఫుటమవుతుంది. కమిషనర్ ఉత్తర్వులు ఇచ్చినా కిందిస్థాయి సిబ్బంది వాటిని అమలు చేయడం లేదు. వాస్తవానికి మచిలీపట్నం మున్సిపాలిటీ మున్సిపల్ కార్పొరేషన్ గా మారిన తర్వాత ఐఏఎస్ ఆఫీసర్ ను కమిషనర్ గా రావాల్సి ఉండగా బందరు దౌర్భాగ్యం పనికిమాలిన కమిషనర్ వచ్చాడని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థులు గణిత శాస్త్రంపై అవగాహన కలిగి ఉండాలి..



కాకినాడ ప్రజా పాలన ప్రతినిధి: ప్రాచీన కాలం నుంచి నిత్యజీవితంలో గణితం ఒక భాగమైయిందని కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ పి చిరంజీవిని కుమారి పేర్కొన్నారు. యూజీసి ఆదేశాల మేరకు కాకినాడ –సామర్లకోట రోడ్ లో గల డాక్టర్ పీవీఎన్ రాజు విద్యా ప్రాంగణంలో ఐడియల్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ (ఎ) మ్యాథమెటిక్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న రీసెంట్ ట్రెండ్స్ ఇన్ ప్యూర్ అండ్ అప్లైడ్ మ్యాథమెటిక్స్ నేషనల్ సెమినార్ ను ముఖ్య అతిధులతో కలిసి డాక్టర్ పి చిరంజీవిని కుమారి జ్యోతి ప్రజ్వలన చేసి గీతాలపనతో సెమినార్ ను ప్రారంభించారు. కాకినాడ ఐడియల్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ ప్రిన్సిపల్ డాక్టర్ టి.సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తమిళనాడు రాష్ట్రం తిరుచి ఆర్ వి ఎస్ కాలేజ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ ఫార్మర్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రాజుబాన్ రాజ్, మ్యాథమెటిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ హెచ్ఓడి డిపిఎస్ కిరణ్, నూజివీడు రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ సిహెచ్ మాచరయ్య, కమిషనరేట్ కాలేజీఎట్ ఎడ్యుకేషన్ జాయిన్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ డేవిడ్ కుమార్ స్వామి, కాకినాడ ఏఎస్ డి గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ వుమెన్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి అనంత లక్ష్మీ, విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ హెూనోరాయ్ ప్రొఫెసర్ డాక్టర్ కేకేఎన్ శర్మలు హాజరైయ్యారు. సెమినార్ కు సంబందించి విద్యార్దులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.చిరంజీవిని కుమారి మాట్లాడుతూ గణితం యొక్క ప్రాధాన్యత లెక్చరర్స్ విద్యార్థులకు తెలియజేయాలని సెమినార్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల్లో గణితం పట్ల భయాన్ని తొలగించి సానుకూల ధోరణి కల్పించేందుకు ఎటువంటి సెమినార్లు ఉపయోగపడతాయన్నారు. విద్యార్దులు ఇటువంటి సెమినార్ లకు హజరవ్వాలని కోరారు. తమ కాలేజ్ లో పీజీ చేసిన విద్యార్థి సెమినార్ కు హజరవ్వడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఐడియల్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ మ్యాథమెటిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఏ సిహెచ్ స్రవంతి, మ్యాథమెటిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కెటిఎన్ జ్యోతి, కాలేజ్ లెక్చరర్లు, అధ్యాపకేతర సిబ్బంది, ఉభయ గోదావరి జిల్లాల నుంచి లెక్చరర్లు, డిగ్రీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు చేయించాలి: జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంలో చైర్మన్ కావూరి రమణారెడ్డి



చీరాల, జనవరి 20, ప్రజాపాలన : రైతులకు గిట్టుబాటు ధర ఉండేలా ధాన్యం కొనుగోలు చేయించాలని, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి కోరారు. బాపట్ల జిల్లా కలెక్టరేట్లో జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంలో చైర్మన్ రమణారెడ్డి, జిల్లా వ్యవ సాయ సలహా మండలి సభ్యులు పులి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ రమణారెడ్డి మాట్లాడుతూ, పంట, మురుగు కాలువ లలో గుర్రపుడెక్క తొలగించాలని, నీటిపారుదల సక్రమంగా ఉండేలా చేసి, రైతులకు సాగునీటి సరఫరాలో ఇబ్బందిలేకుండా చూడాలన్నారు. పలు రైతు సంబంధిత సమస్యలను, సమావేశంలో తెలియజేసి, వాటి పరిష్కారానికి, తగిన చర్యలు చేపట్టాలని, జిల్లా అధికారులని కోరారు.

# ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ నిర్వహించు కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షకు సర్వం సిద్ధం: జిల్లా ఎస్పీ




మచిలీపట్నం టౌన్. జనవరి 20 ప్రజాపాలన : పోలీస్ శాఖలోకి నూతనంగా ఉద్యోగాల నియామకాలకు 22.01.2023 వ తేదీన ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ వారు నిర్వహించు కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షకు పూర్తి ఏర్పాట్లు చేశామని, పరీక్షా అధ్యంతం పూర్తి పారదర్శకంగా పటిష్ట పోలీసు బందోబస్తు నడుమ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ పి జాషువా తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 27 పరీక్షా కేంద్రాలలో 18062 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తుండగా, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఆటంకం కలగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, పరీక్ష ప్రారంభం నుంచి ముగింపు వరకు పూర్తి పారదర్శకంగా జరిగేలా పరీక్షా కేంద్రాల వద్ద తీసుకోవలసిన చర్యలు గూర్చి పోలీసు అధికారులకు సూచనలు చేశారు. అలాగే పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించవలసిన నియమ నిబంధనలు గూర్చి తెలియజేశారు

ముఖ్య గమనిక

పరీక్షా కేంద్రం విషయంలో గందరగోళం వద్దు

కానూరు,గన్నవరం పరిధిలో పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు వారి యొక్క పరీక్షా కేంద్రాలను ముందుగానే వెళ్లి పరిశీలించాలి ఎందుకంటే సిద్ధార్థ ఇన్స్టిట్యూషన్స్ పేరు పై 7 పరీక్షా కేంద్రాలు ఉన్నాయి కనుక ముందుగానే వెళ్లి కేంద్రాలను సందర్శించడం వలన ఆలస్యాన్ని అధిగమించవచ్చు. సమయానికే పరీక్షా కేంద్రాలకు సులువుగా చేరవచ్చు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 01:00 వరకు నిర్వహించే కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షకు 9 గంటలకే అభ్యర్థులంతా పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకోవాలి. పరీక్షా సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతి లేదు. పరీక్ష రాయడానికి వచ్చిన అభ్యర్థులందరినీ పూర్తి తనిఖీ చేసిన పిమ్మట హాల్లోకి పంపడం జరుగుతుంది. పరీక్ష పూర్తయ్యేంతవరకు నిర్దేశించిన సమయం కంటే ముందుగా బయటకు పంపరు. పరీక్షా కేంద్రాల్లోనికి ఎలాంటి సెల్ ఫోన్స్ ,ఎలక్ట్రానిక్ పరికరాలు, స్టాప్ వాచ్లు, ఇతర పరికరాలకు అనుమతి లేదు. పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులు తమ వెంట తెచ్చుకున్న బ్యాగులు ఇతర విలువైన వస్తువులు బద్ధపరుచుకోవడానికి క్లాక్ రూమ్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది. అభ్యర్థులు తమ వెంట హాల్ టికెట్స్ తో పాటు, బ్లూ/బ్లాక్ పెన్, ఒరిజినల్ గుర్తింపు కార్డు తీసుకురావాలి. అభ్యర్థులు ఎవరు కూడా ఎలాంటి అవకతవకలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయి. అలా కేసుల్లో ఇరుక్కున్నవారు భవిష్యత్తులో ఎటువంటి ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు కారు. ప్రతి అభ్యర్థి పరీక్షా కేంద్రాలకు 15 నిమిషాలు ముందుగానే చేరాలి సెకను ఆలస్యమైన పరీక్షకు అనుమతి లేదు. పరీక్ష రాయకుండా నగదు చెల్లిస్తే ఉద్యోగం వస్తుందని చెప్పే దళారుల మాటలను నమ్మి అభ్యర్థులు మోసపోవద్దు. నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులు అయినవారికీ మాత్రమే ఉద్యోగం లభిస్తుంది. అలాగే పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న జిరాక్స్ సెంటర్లు, నెట్ సెంటర్స్, కోచింగ్ సెంటర్స్, అన్నింటిని ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మూసివేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. పరీక్ష మొత్తం పూర్తిపారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించడం జరుగుతుంది కనుక అభ్యర్థులంతా ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా పరీక్షకు హాజరై ఉత్తీర్ణత సాధించి ఉద్యోగం పొందాలని, పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించడంతోపాటు, మహిళా అభ్యర్థుల సౌకర్యార్థం మహిళ సిబ్బందిని నియమించడం జరిగిందని, పరీక్షారద్దులంతా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ జాషువా పత్రిక ముఖంగా తెలియజేశారు.

## జిల్లాలో అనీమియా నివారణకు సూక్ష్మస్థాయిలో చర్యలు తీసుకోవాలి

### ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషి చేయాలి – సమీర్ శర్మ




మచిలీపట్నం కలెక్టరేట్ : జనవరి 20 ప్రజాపాలన : గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలలో అనీమియా నివారణకు సూక్ష్మస్థాయిలో చర్యలుతీసుకోవాలని తద్వారా ఆరోగ్యవంతమైన సమాజానికి కృషి చేయాలని సీఈఓ టు సీఎం డా.సమీర్ శర్మఅన్నారు. సీఈఓ టు సీఎం డా.సమీర్ శర్మ శుక్రవారం కృష్ణాజిల్లాలో పర్యటించారు. తొలుత కలెక్టరేట్సమావేశపు హాల్లో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు సంబంధించి 8 ప్రధాన సూచికలలో జిల్లా ప్రగతిసమీక్షించారు. జిల్లాలో మండల వారీ, సచివాలయాల వారీ గర్భవతులు, బాలింతలు, 10–19 సం. మధ్యవయస్సు గల కిశోర బాలికలు, వారిలో అనీమియా బాధితులు, జగనన్న గోరుముద్ద, బాలామృతంవంటి పథకాల కింద అనీమియా బాధితులకు అందిస్తున్న పౌష్టికాహారం, అనీమియా నివారణకుతీసుకుంటున్న చర్యల గురించి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సమీర్ శర్మకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్సమర్పించారు. డా.సమీర్ శర్మ మాట్లాడుతూ ముఖ్యంగా అనీమియా బాధితులలో సివియర్ కేసులపై దృష్టిసారించి వారిలో ఎనీమిక్ నివారింపబడుటకు చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయాల వారీగా అనీమియా బాధితులపై ఫోకస్ పెట్టి ప్రతి ఒక్కరూ అనీమియా నుండి నివారణ పొందేంతవరకుఅవసరమైన చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులకు ఆయనసూచించారు. జిల్లాలో 10–19 సం. మధ్య వయస్సు గల కిశోర బాలికలు 78,138 కాగా వీరిలో ఎనీమిక్ 61.67శాతం కాగా 20 శాతానికి తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. 15–49 సం. మధ్య వయస్సు గలమహిళల్లో గర్భవతులు 12 వేల మందికి పైగా ఉన్నారని, వారిలో ఎనీమిక్ గత అక్టోబర్ మాసంలో39.38 శాతం కాగా, డిసెంబర్ నాటికి 32.14 శాతానికి తగ్గించినట్లు తెలిపారు. 0–5 సం. పిల్లల్లో ఎత్తుతక్కువ గల వారు 4,352 మంది, బరువు తక్కువ పిల్లలు 2,585 మందిని గుర్తించగా, వీరికి వైయస్ఆర్సంపూర్ణ పోషణ పథకర కింద పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, డిఎంఅండ్ హెచ్ డా. గీతాబాయి, డిఐఓ డా.శర్మిష్ట,ఐసిడిఎస్ పీడీ ఎస్.సువర్ణ, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సరస్వతి, పీడీ డ్వామా జివి. సూర్యనారాయణ,పీడి డిఆర్డిఏ పీఎస్ఆర్.ప్రసాద్, డిపిఓ నాగేశ్వరనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వూరు లో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంఖు స్థాపన



కొవ్వూరు ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలో విద్యా వైద్య రంగాలకు అత్యం త ప్రాధాన్యత నిస్తున్నారని రాష్ట్ర హెూమ్ మంత్రి డా.తానేటి వనిత అన్నారు. కొవ్వూరు పట్ట ణం లో పండిత మదన మోహన మాలవ్య పురపాలక ఉన్నత పాఠశాలలో శుక్రవారం రూ.108 లక్షలతో "మన బడి నాడు నేడు" అదనపు తరగతి గదుల నిర్మాణ పనుల శంఖు స్థాపన కార్యక్రమంలో రాష్ట్ర హెూం మంత్రి డా. తానేటి వనిత,జిల్లా కలెక్టర్ కె. మాధవి లత వారితో కలసి పాల్గొన్నా రు. ఈ సందర్భంగా మంత్రి వనిత మాట్లాడుతూ నియోజ కవర్గం లోని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో నాడు – నేడు పథకం ద్వారా మౌళిక వసతు లు కల్పించి ఆధునీకరించడం జరుగుతోందన్నారు. జగనన్న విద్యా కానుక కింద విద్యార్థు లకు కిట్లు పంపిణీ చేయడం జరిగితొందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ ని తీర్చిదిద్దే విధంగా మంచి కార్యాచరణతోముందు కెళుతున్నామన్నారు. పేద విద్యార్థుల భవిష్యత్తుకు పటిష్ట పునాది వేసి, కార్పొరేట్ పాఠశా లలకు ధీటుగా ప్రభుత్వ పాఠశా లల్లో మౌలిక వసతులు కల్పిం చామని అన్నారు. విద్యా వ్య వస్థలో సమూల మార్పుల కు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన రెడ్డి శ్రీకారం చుట్టారన్నా రు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని అన్నారు. విద్యా రంగంపై ముఖ్యమంత్రి జగ న్మోహ న్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూ పుతున్నారని దీనిలో భాగంగా అంత ర్జాతీయ స్థాయిలో పోటీ పడే విధంగా సీబీఎస్ఇ సిలబ స్ తో బోధన అందిస్తున్నామ న్నారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యం గా ఉండా లనేది ప్రభుత్వ లక్ష్య మన్నారు. జగనన్న గోరుముద్ద పథకం ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం జరు గు తొందన్నారు. అమ్మ ఒడి పథకం లో భాగంగా ప్రతీ ఏడా ది విద్యార్థుల తల్లుల ఖాతా ల్లో15 వేల రూపాయలు జమ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజమండ్రిలో బ్లేడ్ బ్యాచ్ ఆగడాలను అరికట్టాలి



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: సోమవారం నాడు బస్సు డ్రైవర్ గా పని చేస్తున్న కొయ్య రాజశేఖర్ %వా/శీ% చిన్నబ్బాయి అనే వ్యక్తి ఇంటికి వెళుతుండగా మార్గ మధ్య లో బ్లేడ్ బ్యాచ్ స్థానిక మల్లయ్య పేట డంపింగ్ యార్డ్ ఆర్ అండ్ బి కాలనీలో రాజశేఖర్ నీ అడ్డగించి అతికురవంగా బ్లేడ్ తో చీరి వేశారు వెంటనే స్థానిక ప్రజలు రాజశేఖర్ రాజమండ్రి గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించారు అక్కడ ఎమ్మెల్సీ కేసు 341,324,%తీ/ష34 ఖూజ% కేసు నమోదు అయింది , అయినా నేటికీ రాజశేఖర్ కి ఎటువంటి న్యాయం జరగకపోగా దుండగులును నియంత్రించడంలో పోలీస్ యంత్రాంగం పూర్తి నిర్లక్ష్య వైఖరిని కొనసాగించడం వలన రాజశేఖర్ కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు తమకు న్యాయం చేయాలని బ్లేడ్ బ్యాచ్ ఆగడాలను అరికట్టాలని స్థానిక ప్రజానీకం తెలిపారు



**మాజీ మంత్రి, పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలుసు పార్థసారధి గారిని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పరామర్శించారు. ఇటీవల ఆయన తండ్రి, మాజీ పార్లమెంటు సభ్యులు కొలుసు పెద రెడ్డియ్య యాదవ్ గారు మరణించడంతో, ఈరోజు కూచిపూడి మండలం కారకంపాడు గ్రామంలోని ఆయన స్వగృహానికి వెళ్లి, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.**

## టిడిపితోనే బీసీల అభివృద్ధి



తూరంగి: తెలుగుదేశం పార్టీతోనే బీసీల అభివృద్ధి సాధ్యమని కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి అన్నారు. శుక్రవారం కాకినాడ రూరల్ మండల పరిధిలోని తూరంగి గ్రామంలో ఇంటింటికి మీ అనంతలక్ష్మి తో పాటు ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ టీడీపీ వ్యవస్థాపకుడు దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించేవిధంగా వీపీ సింగ్ హయాంలో పార్లమెంటులో బిల్లు పాస్ చేయించారన్నారు. వాటిని 34 శాతానికి ఎన్టీఆర్ పెంచారన్నారు. జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత బీసీలకు 24 శాతానికి కుదించారన్నారు. ప్రస్తుతం సీఎం జగన్ కులాల వారీగా బీసీలకు 56 కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు ఇవ్వకుండా, రుణాలు, సబ్సిడీలు మంజురు చేయకుండా బీసీలను మోసం చేస్తున్నారన్నారు. ఎంతో బీసీలను పెద్ద నాయకులుగా చేసిన ఘనత టిడిపిదేనన్నారు. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో బీసీలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందాయని ప్రస్తుత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రాధాన్యం లేదన్నారు. బీసీలంతా ఐక్యతతో చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడానికి కృషి చేయాలన్నారు. బీసీల పార్టీ ఏదైన ఉందంటే అది ఒక్క తెలుగు దేశం పార్టీనేనని, బీసీలంతా ఏకమై టీడీపీని మరింత బలోపేతం చేసి చంద్రబాబు నాయుడుకు నైతిక మద్దతు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి కోరారు. అనంతరం డాక్టర్ ఎస్ మీనా అనాథ వృద్ధుల ఆశ్రమంలో చీరలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మిరపల సూర్య ప్రకాష్, జక్కే అప్పన్న, అనసూయ సుబ్రహ్మణ్యం, గురు గణేష్, నురుకుర్తి శ్రీనివాస్, మాత మరిడియ్య, కాకినాడ రూరల్ నియోజకవర్గం కొప్పుల వెలమల సంఘం అధ్యక్షులు యాసలపు కన్నబాబు, బుంగా సింహాద్రి, పంపన కన్నారావు, మద్దూరి స్వామి, పిల్లి విజయ్ గోపాల్, బొజ్జ భవాని సాంబశివరావు, మహాలక్ష్మి మరియు భారీ సంఖ్యలో తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాహనాల విస్తృత తనిఖీ




నూజివీడు ప్రజా పాలన ప్రతినిధి: నూజివీ డు పట్టణంలో పోలీసులు వాహనాలను విస్తృతంగా తనిఖీ చేస్తున్నారు. ఏలూరు జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ ఆదేశాను సారం శుక్రవారం పట్టణంలోని ప్రధాన రహదారుల వెంబడి వాహనాలను తనిఖీ చేస్తున్నారు. మైనారిటీ తెరకుండా వాహనాలను నడపడం, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవింగ్ పట్ల కఠినంగా వ్యవహరిస్తామని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణారెడ్డి స్పష్టం చేస్తున్నారు. లైసెన్స్ ధ్రువీకరణ పత్రాలు లేకుంటే కేసులు తప్పమన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకపోతే జరిమానాలతో పాటు జైలు శిక్షలు కూడా తప్పవని ఘాటుగా హెచ్చరిస్తున్నారు. ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ ఆదేశానుసారం కేసులు నమోదు చేస్తున్నట్లుగా స్పష్టం చేశారు.

# అమెరికాలో బాలయ్య బాబు అదిరిపోయే కలెక్షన్లు..!



నటసింహం.. నందమూరి బాలకృష్ణ గత కొంత కాలంగా బాక్సాఫీసు వద్ద సరికొత్త రికార్డులను క్రియేట్ చేస్తున్నాడు. తాజాగా వీర సింహారెడ్డి సినిమాతో సంక్రాంతి బరిలో దిగి భాక్సాఫీసును బద్ధలు కొట్టాడు. కేవలం తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించాడు. ముఖ్యంగా అమెరికాలో బాలయ్య బాబుకు విపరీతమైన ఫ్యాన్స్ ఉన్నారు. ఆయన చాలా సినిమాలు అక్కడ కూడా విడదలడం భారీ స్థాయిలో కలెక్షన్లు సాధించడం పరిపాటిగా మారింది. తాజాగా వచ్చిన వీరసింహా రెడ్డి అమెరికాలో 1.04 మిలియన్ డాలర్ల గ్రాస్ కలెక్షన్ల రాబట్టి సరికొత్త రికార్డు సృష్టించింది. ఇది అన్ని సినిమాలకంటే ఈ సినిమాకే పెద్ద మొత్తంలో కలెక్షన్లు వసూలు అయ్యాయి. అలాగే నందమూరి బాలకృష్ణ కెరియర్ లో అఖండ సినిమా మొన్నటి వరకు అత్యధిక కలెక్షన్లు అందుకున్న సినిమాగా నిలిచింది. బోయపాటి శ్రీను దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా అమెరికాలో రిలీజ్ అయి 1 మిలియన్ డాలర్ల కలెక్షన్లను సాధించింది. అంతకు ముందు నందమూరి తారక రామారావు జీవితం ఆధారంగా తెరకెక్కిన ఎన్టీఆర్ బయోపిక్.. ఎన్టీఆర్ కథానాయకుడు సినిమా కూడా బాగానే ఆడింది. ఆయన జీవిత చరిత్ర గురించి తెలుసుకునేందుకు కొందరు సినిమాను చూడగా.. బాలకృష్ణ తండ్రి పాత్రలో ఎలా కనిపించారో తెలుసుకునేందుకు మరికొందరు సినిమాను చూశారు. సినిమా ఎలా ఉందనే విషయం పక్కన పెడితే.. యూఎస్ లోనూ ఈ సినిమా భారీ కలెక్షన్లనే సాధించింది. 928 వేల డాలర్ల గ్రాస్ కలెక్షన్లు సాధించింది.

## ఆ సమయంలో చాలా బాధగా అనిపించింది : రాజమౌళి



టాలీవుడ్ జక్కన్న రాజమౌళి తన ఆర్ఆర్ఆర్ సినిమాను ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధికారికంగా ఆస్కార్ కు నామినేట్ చేయక పోవడం పట్ల మొదటి సారి స్పందించాడు. దేశం తరపున అధికారికంగా ఆస్కార్ ఎంట్రీ లభించక పోవడం పట్ల నిరాశ చెందాను. ఆ సమయంలో చాలా బాధగా అనిపించిందని రాజమౌళి అన్నాడు. ఇంకా జక్కన్న మాట్లాడుతూ... ఆర్ఆర్ఆర్ సినిమా దేశం తరపున ఆస్కార్ అవార్డులకు అధికారికంగా ఎంట్రీ ఇచ్చి ఉంటే బాగుండేది. విదేశీయులు కూడా అదే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి నిబంధనలు ఏంటీ... ఎలా వర్క్ చేస్తుంది.. ఏ ప్రాతిపదికన ఆస్కార్ కు ఎంపిక చేస్తారు అనే విషయం నాకు తెలియదు కనుక నేను ఆ విషయం గురించి ఎక్కువగా మాట్లాడాలి అనుకోవడం లేదు. ఆస్కార్ కు అధికారికంగా ఎంట్రీ సాధించక పోవడం పట్ల ఎక్కువగా ఆలోచించలేదు. దాని గురించి ఆలోచిస్తూ ఉండే వాళ్లం కాదు మేము. ముందడుగు వేయాలి అనుకున్నాం.. అందుకోసం మా వంతు ప్రయత్నాలు చేశాం. మన దేశంకు చెందిన లాస్ట్ ఫిల్మ్ షో కు ఆస్కార్ షార్ట్ లిస్ట్ లో చోటు దక్కడం ఆనందంగా ఉందని జక్కన్న పేర్కొన్నాడు. భారత్ నుండి అధికారిక ఎంట్రీ దక్కక పోవడంతో రాజమౌళి అంతర్జాతీయ స్థాయి ప్రమోషనల్ ఏజెన్సీ తో ఒప్పందం కుదుర్చుకుని నేరుగా ఆస్కార్ కి నామినేట్ అయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు.

# రానా చేతిలో 'అహింస'.. తమ్ముడి కోసమే ఇలా..




దగ్గుబాటి కుటుంబం నుంచి ఇప్పటికే ఇద్దరు హీరోలు సినీ రంగంలో ఉన్నారు. దగ్గుబాటి వెంకటేష్ సీనియర్ హీరోగా తెలుగులో సినిమాలు చేస్తుంటే... ఆయన నట వారసుడిగా ఎంట్రీ ఇచ్చిన దగ్గుబాటి రానా కూడా తనకంటూ సపరేట్ ఫ్యాన్ ఫాలోయింగ్ పెంచుకున్నాడు. బాహుబలి సినిమాతో విలన్గా నటించినా సరే... తనకంటూ ఒక సపరేట్ ఫ్యాన్ బేస్ ఏర్పరచుకుని కేవలం విలక్షణ సినిమాలు మాత్రమే చేస్తూ వెళుతున్నాడు. ఇప్పుడు అదే కుటుంబం నుంచి మరో హీరో ఎంట్రీ ఇస్తున్నాడు. లవ్ స్టోరీలు బాగా చేస్తాడని పేరు ఉన్న తేజ దర్శకత్వంలో అహింస అనే సినిమాతో అభిరాం లాంచ్ అవుతున్నాడు. ఆనంది ఆర్ట్స్ బ్యానర్ మీద ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ దాదాపుగా పూర్తయింది. సినిమా రిలీజ్ కోసం చూస్తున్నారు. అయితే తేజ లాంటి దర్శకుడు చేత సినిమా చేయిస్తే సినిమా మీద మంచి బజ్ ఏర్పడుతుందని దగ్గుబాటి కాంపౌండ్ భావించింది. కానీ ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ అయ్యాక కూడా ప్రేక్షకులను ఏమాత్రం ఆకట్టుకోలేకపోయిందని చెప్పాలి. అభిరామ్పై అప్పట్లో కొన్ని ఆరోపణలు వచ్చాయి. వాస్తవానికి అభిరామ్ మీద అందరికీ ఒక వ్యసన పరుడనే ముద్ర పడి పోయింది. ముందుగా ఆ ముద్ర తొలగించకోకుండానే హీరోగా లాంచ్ చేసే ప్రయత్నాన్ని ప్రేక్షకులు ఎంతవరకు రిసీవ్ చేసుకుంటారు అనేది సినిమా రిలీజ్ అయితే కానీ చెప్పలేము. మొన్న ఈ మధ్య సంక్రాంతి సందర్భంగా ఈ సినిమా ప్రమోషన్స్లో భాగంగా తేజ అభిరామ్ ఇద్దరూ కలిసి ఒక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ ఇంటర్వ్యూలో తన మీద వచ్చిన ఆరోపణలను కవర్ చేసుకునే ప్రయత్నం చేశాడు. అయితే అది ఎంతవరకు ప్రేక్షకులను కన్విన్స్ చేస్తుందో చూడాలి. ఇక తమ్ముడిని ప్రమోట్ చేసేందుకు రానా కూడా రంగంలోకి దిగిపోతున్నాడని అందులో భాగంగానే సినిమా ట్రైలర్ను తన స్నేహితుడు రామ్ చరణ్ చేత లాంచ్ చేయించాడని అంటున్నారు. అయితే మరి ఈ హీరో ఎంతవరకు ప్రేక్షకులకు కనెక్ట్ అవుతాడు అనేది చూడాలి.

# ఆ స్టార్ హీరో చాల డిఫరెంట్... చూసి షాక్ అయ్యాను



ఇళయదళపతి విజయ్ స్టార్ హీరోగా తనకంటూ ప్రత్యేకమైన బ్రాండ్ ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం కోలీవుడ్ లో ఉన్న స్టార్ హీరోలలో ఓ విధంగా చెప్పాలంటే నెంబర్ 1గా విజయ్ కొనసాగుతున్నాడు. విజయ్ తర్వాత అజిత్ కుమార్ కూడా ఉన్నారు. తెలుగులో పవన్ కళ్యాణ్ కి ఏ రేంజ్ లో ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందో విజయ్ కి కూడా అలాగే ఉంది. తమిళంలో అతని నుంచి వచ్చే ప్రతి సినిమా కూడా చాలా ఈజీగా వంద కోట్ల మార్క్ కలెక్షన్స్ ని అందుకుంటుంది. కోలీవుడ్ లో హైయెస్ట్ రెమ్యునరేషన్ తీసుకునే హీరోలలో విజయ్ మొదటి స్థానంలో ఉంటాడు. అయితే ఈ జెనరేషన్ హీరోలు హైపర్ యాక్టివ్ గా ఉంటారు. అలాగే షాట్ గ్యాప్ మధ్యలో క్యార్ వ్యాన్ లోకి వెళ్లి రిలాక్స్ అవ్వడానికి ప్రయారిటీ ఇస్తారు. అయితే దీనికి విజయ్ కంప్లీట్ గా విరుద్ధం అని ఒకప్పటి హీరో క్యారెక్టర్ ఆర్టిస్ట్ శ్రీకాంత్ అంటున్నారు. తాజాగా వారసుడు సినిమాలో విజయ్ కి అన్న పాత్రలో శ్రీకాంత్ నటించాడు. ఈ నేపథ్యంలో విజయ్ తో స్క్రీన్ షేర్ చేసుకునే అవకాశం విజయ్ కి వచ్చింది. ఈ నేపథ్యంలో విజయ్ ని దగ్గరుండి చూసిన శ్రీకాంత్ షూటింగ్ సమయంలో అతను ఎలా ఉంటాడనే విషయాన్ని ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. షూటింగ్ సమయంలో విజయ్ ఎవరితో కూడా ఎక్కువగా మాట్లాడాడు. ఒంటరిగా ఉండటానికి ఇష్టపడతాడు. కనీసం అతను ఫోన్ కూడా ఉపయోగించడు అనే విషయం చాలా మందికి తెలియదు. షూటింగ్ సమయంలో క్యార్ వ్యాన్ లోకి అస్సలు వెళ్ళడు. షాట్ గ్యాప్ లో అతను వీలైనంత వరకు డైలాగ్స్ ప్రాక్టీస్ చేయడంతో పాటు సీన్ ని ఎంత బెటర్ గా చేయాలి అనే విషయాలని మాత్రమే ఆలోచిస్తూ ఉంటాడు. ఓ స్టార్ హీరో అనే ఫీలింగ్ ఎక్కడా కనిపించదు. చాలా సింపుల్ గా కనిపిస్తూ ఉంటాడు. అలాంటి బిహేవియర్ చాలా తక్కువ మందిలో కనిపిస్తుంది అని శ్రీకాంత్ చెప్పుకొచ్చారు. ఇక శ్రీకాంత్ చెప్పిన మాటలు కోలీవుడ్ సర్కిల్ లో కూడా వైరల్ కావడంతో తమ హీరో సింపుల్ లైఫ్ స్టైల్ చూసి చాలా మంది నేర్చుకోవాలని ఫ్యాన్స్ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

# ప్రతాపరెడ్డి కొత్త సినిమా టీజర్ చూశారా?




వీర సింహారెడ్డి సినిమాతో దునియా విజయ్ టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కన్నడ నాట స్టార్ హీరోగా వెలుగొందుతున్న దునియా విజయ్ ఈ సినిమాతో విలన్ గా టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చాడు. కెరియర్లో ముందుగా చిన్న చిన్న పాత్రలు చేస్తూ సినీ రంగంలో నిలదొక్కుకునే ప్రయత్నం చేసిన విజయ్ కుమార్... దునియా సినిమాతో మొట్టమొదటి హిట్ అందుకున్నాడు. తరువాత చందా జంగ్లీ జానీ మేరా నామ్ ప్రీతి మేరా కామ్ జయమ్మన మగా సినిమాలతో కన్నడలో స్టార్ హీరో అనిపించుకుంటూ సినిమాలు చేస్తూ వెళుతున్నాడు. ఇక తాజాగా ఆయన పుట్టినరోజు సందర్భంగా ఆయన హీరోగా నటిస్తున్న భీమా అనే సినిమాకి సంబంధించిన ఫస్ట్ లుక్ టీజర్ రిలీజ్ చేసింది సినిమా యూనిట్. ఈ ఫస్ట్ లుక్ టీజర్ లో దునియా విజయ్ తనదైన స్టైల్ లో బైక్ మీద రేసింగ్ చేస్తూ కనిపించాడు. ఇక తనదైన స్టైల్ లో డైలాగులు కూడా చెబుతూ ఈ టీజర్ ద్వారా తన ప్రేక్షకులు అందరినీ ఆకట్టుకునే ప్రయత్నం చేశాడు విజయ్. దునియా విజయ్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాని కృష్ణ క్రియేషన్స్ జగదీష్ ఫిలిమ్స్ అనే బ్యానర్ ల మీద కృష్ణ సార్థక జగదీష్ గౌడ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. బీమా పేరుతో తెరకెక్కుతున్న ఈ సినిమాకి చరణ్ రాజ్ సంగీతం అందిస్తున్నారు. నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన వీర సింహారెడ్డి సినిమాలో దునియా విజయ్ ముసలిమడుగు ప్రతాపరెడ్డి అనే ఒక పాత్రలో నటించారు. నందమూరి బాలకృష్ణ పక్కన అంతే పవర్ఫుల్ విలన్ కావాలని భావించిన గోపీచంద్ మల్లిని ఎన్నో వెతుకులాటల అనంతరం దునియా విజయ్ ను ఫైనల్ చేశారు. దునియా విజయని తీసుకున్న తర్వాత ప్రాజెక్ట్ క్రేజ్ మరో లెవల్ కి వెళ్లిందని చెప్పాలి.

# అమితాబచ్చన్ కి అరుదైన గౌరవం



ఇండియన్ మూవీ లెజెండ్ బాలీవుడ్ బిగ్ బి అమితాబచ్చన్ స్థాయి గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఇండియన్ సినిమా అంటే ప్రపంచంలో ఎక్కడైనా ముందుగా వినిపించే పేరు అమితాబచ్చన్. ఇదిలా ఉంటే ఇప్పుడు అమితాబచ్చన్ కి అరుదైన గౌరవం సౌదీలో లభించింది. ఫుట్ బాల్ లెజెండ్స్ మెస్సి రోనాల్డో నెయిమర్ వంటి స్టార్స్ అందరూ కలిసి ఆడుగుతున్న ఫ్రెండ్లీ మ్యాచ్ లోప్రారంభించే అవకాశం లభించింది. రియాద్ లో జరగనున్న మ్యాచ్ ని గెస్ట్ గా వెళ్లి ఆటగాళ్ళు అందరికి కరచాలనం చేసి గేమ్ ని స్టార్ట్ చేశారు. దీనికి సంబందించిన వీడియోని ఇన్స్టాగ్రామ్ ద్వారా పంచుకున్నారు. ఈ వీడియోని కేవలం 4 గంటల్లో 22 లక్షలకి పైగా నెటిజన్లు వీక్షించడం విశేషం. దీనిని బట్టి అమితాబచ్చన్ క్రేజ్ ఏ రేంజ్ లో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక ఈ వీడియోని షేర్ చేయడంతో పాటు ఫుట్ బాల్ దిగ్గజ ఆటగాళ్ళతో కలిసి మాట్లాడటం చాలా సంతోషంగా ఉందని అమితాబచ్చన్ తన ఆనందాన్ని పంచుకున్నారు. ఇదిలా ఉంటే అమితాబచ్చన్ వారందరికీ కలిసి దిగిన ఫోటోని కూడా ఇన్స్టాగ్రామ్ లో షేర్ చేసుకున్నారు. ఇక అమితాబచ్చన్ షేర్ చేసిన వీడియోపై విరాట్ కోహ్లీతో పాటు బాలీవుడ్ సెలబ్రిటీ ప్రముఖులు కూడా రెస్పాండ్ కావడం విశేషం. ఇదిలా ఉంటే ప్రస్తుతం ప్రాజెక్ట్ కె సినిమాలో అమితాబచ్చన్ నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో పరశురామ్ పాత్రలో అమితాబ్ నటిస్తున్నాడు. ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. అలాగే హిందీలో మరో ఐదు ప్రాజెక్ట్స్ కూడా సెట్స్ పైకి వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నాయి. ఇవన్నీ పెద్ద పెద్ద ప్రాజెక్ట్స్ కావడం విశేషం. మరో వైపు సౌత్ లో కూడా పాన్ ఇండియా ప్రాజెక్ట్స్ కోసం కూడా అమితాబచ్చన్ తో సంప్రదింపులు జరుపుతున్నారు.




"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com